# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం ప్రభాత వార్త

శుక్రవారం 04, ఏప్రిల్ 2025    16 పేజీలు





## నేత్రపర్వంగా గరుఢపట ఆవిష్కరణ

-భద్రాద్రి దేవస్థానంలో కొనసాగుతున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

-క్రతువులలో పాల్గొన్న శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాధ జీయర్ స్వామి



# గుట్టు రట్టు

## దోచుకున్న భూములు రెవెన్యూవేనట

- వార్త కథనంతో నిగ్గు తేల్చిన అటవీశాఖ
- వీటి విలువ రూ.200కోట్ల పైమాటే
- వీళ్ళకి పట్టాలిచ్చిందెవరు
- అనుభవంలో ఉన్న వారి వివరాలేమి
- ఓ ఆర్ఐ కూడా ఆక్రమణదారేనట
- మారుబేరాలకు విక్రయించినట్లు ప్రాథమిక సమాచారం
- ఏజన్సీలో గిరిజనేతరుల దందాయిజం
- తక్షణం సర్వే చేయిస్తానన్న తహశీల్దార్ కృష్ణప్రసాద్

16 లో..

అశ్వారావుపేట-ప్రభాతవార్త : అశ్వారావుపేట భూకుంభకోణ వ్యవహారం కొత్తమలుపు తిరిగింది. దాదాపు రూ.200 కోట్లకు పైగా విలువైన అటవీశాఖ భూముల్ని దోచేశారంటూ గురువారం ప్రభాతవార్త కథనాన్ని వెల్లడించిన క్రమంలో ఆశాఖ విచారణ చేపట్టి.,దురాక్రమణకు గురైన ఆస్థులు తమవి కావని.,ఇదంతా రెవెన్యూదేనంటూ అసలు గుట్టురట్టు చేయడం విశేషం. దమ్మపేట రేంజి అధికారి కరుణాకరాచారి తన సిబ్బంది సహాయంతో గురువారం మధ్యాహ్నం వివాదాస్పద ప్రాంతాన్ని సర్వే చేశారు. ఇప్పుడేవైతే భూములు సాగవుతున్నాయో.,సదరు వ్యక్తులు కొద్దిభాగపు అటవీభూమిని మాత్రమే ఆక్రమించినట్లు గుర్తించామని, తక్షణం ఆ భాగాన్ని వదిలివేయాలని సంబంధిత వ్యక్తులకు నోటీస్‌లు ఇచ్చామని, కొద్దిరోజులు వేచిచూసి తామే తొలగించిపారేస్తామని రేంజర్ చారి కొందరు పత్రికలవారికి స్పష్టం చేశారు. దీన్నిబట్టి చూస్తే వందలాది ఎకరాల భూవిస్తీర్ణమంతా రెవెన్యూదేనని ఆయన చెప్పకనే చెప్పారు.



# ఏజెన్సీలో.. నకిలీలు

## గుట్టుచప్పుడు కాకుండా సర్దేస్తున్నారు

- జోరుగా దొంగనోట్ల చలామణీ
- కోట్లకు పడగెత్తిన నకిలీ నోటు బాబులు..
- వ్యాపార ముసుగులో చీకటి దందా..
- కూలీల మాటున నోట్ల మార్పిడి..
- అమాయక ఆదివాసీలే లక్ష్యం..
- కూలీల చెల్లింపులో నోట్ల చలామణీ
- వారపు సంతలో నకిలీనోట్లు
- దేశ , రాష్ట్రాల సరిహద్దు దాటి ఏజన్సీ ప్రాంతానికి వస్తున్న నకిలీ కరెన్సీ..?
- నకిలీ నోట్ల పై నిఘా ఎక్కడ ...
- నిఘా పెడితే వెలుగులోకి చీకటి కోణాలు

2వ పేజీలో...

చర్ల : (ప్రభాతవార్త)

దేశ ఆర్థిక వ్యవస్థనే చిన్నా బిన్నం చేసే నకిలీ నోట్లు ఏజన్సీ ప్రాంతంలో విరివిగా లభ్యం అవుతుండటం ఆందోళనకు గురిచేస్తుంది.దేశ వ్యాప్తంగా నకిలీ నోట్ల ముద్రణ చెలామనీ విచ్చల విడిగా సాగుతున్న తరుణంలో ఆర్థిక మాద్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని దేశ ప్రధానిగా భాద్యతలు చేపట్టిన ప్రధాని నరేంద్ర మోడి కరెన్సీ నోట్లను నిషేదించి అప్పట్లో సంచలన నిర్ణయం తీసుకున్నారు.పాత వాటి స్థానంలో కొత్త నోట్లను తీసుకు వచ్చి అర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారు.ఈ వ్యవహారంలో ప్రతిపక్షాల నుండి ఎన్నో ఆరోపనలు వత్తిడిలు వచ్చినా అవేమి పట్టించుకోకుండా నాటి పరిస తితులను సమర్ధవంగా ఎదుర్కొన్నారు.అంతటి ప్రాధాన్యత కలిగిన ఈ అంశం నేడు అక్కడక్కడా మరళా పురుడు పోసుకొని విస్తరిస్తుందని తెలుస్తుంది.దేశ వ్యాప్తంగా ఈ నకిలీ నోట్ల అక్కడక్కడా చలామనీలోకి వస్తున్నట్లు వినికిడి ఉన్నా వాటిని



# వైద్యం మాటున.. వసూళ్ల దందా..!

- ప్రైవేట్ ఆస్పత్రుల మాయజాలం
- వ్యాపారంగా మలుచుకుంటున్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు
- కంటికైనా కనికరం కనిపించడం లేదు

ఖమ్మం ప్రభాతవార్త:

కొందరు ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహాకులు ప్రజారోగ్యాన్ని కూని చేస్తున్నారు. సంపాదనే

9 లో..

# అక్రమ ఇటుకబట్టీలు

- నిబంధనలకు విరుద్ధంగా మట్టితవ్వకాలు
- మైనింగ్ లీజులు లేకుండానే దాష్టీకం
- పెసా నియమాలకు తిలోదకాలు
- గ్రామపంచాయతీ అనుమతెలా ఇస్తున్నది
- విద్యుత్ కనెక్షన్లకు ప్రమాణమేది
- బాలకార్మికులతో వెట్టిచాకిరి

కారేపల్లి-ప్రభాతవార్త

కారేపల్లి మండలంలో నిబంధనలకు నిలువుపాతరేసి మరీ ఇటుకబట్టీల వ్యాపారం సాగుతున్నది. దేనికీ అనుమతులుండవు. అయినా అక్రమ మార్గాల్లో రూ.కోట్లు గడిస్తూ చట్టాలకు తూట్లుపొడుస్తున్నారు. నిజానికి ఇది ఏజన్సీ ప్రాంతం.



2 లో..




# రైతును రాజును చేయడమే లక్ష్యం..

- మార్పు కావాలనే ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారు
- 25లక్షల 65వేల మందికి రుణమాఫీ చేశాం..
- దేశ చరిత్రలోనే బోనస్ రూ.500 ఇచ్చిన చరిత్ర మనది
- బీఆర్ఎస్ వరి వేస్తే ఉరి అని చెప్పింది..
- తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి

## ఏజన్సీలో " నకిలీలు "

**(మొదటి పేజీ తరువాయి..)**

సమర్ధవంగా మన నిఘా సంస్థలు అడ్డుకట్ట వేస్తున్నా అక్కడక్కడ ఈ వ్యవహారం వెలుగు చూస్తుండటం ఆందోళన కలిగించే అంశం..ఈజీ మనీ సంపాదనకు అలవాటు పడిన కిలాడి కేటుగాళ్లు అక్రమార్జనే ధ్యేయంగా తమకున్న వ్యక్తి గత పరిచయాల ద్వారా ఏజన్సీలో అక్రమ వ్యాపారానికి తెరలేపినట్లు ఆరోపనలు వినిపిస్తున్నాయి.

**ఏజన్సీలో " నకిలీలు "**

నోట్ల రద్దు తర్వాత నకిలీ నోట్ల వ్యవహారం అప్పుడప్పుడూ అక్కడక్కడ వార్తలు మనం వింటున్నాం..రాష్ట్రంలో దొంగనోట్ల చలామని దారుల నుండి పోలీసులు ( ముద్రణ యంత్రాలను ) పట్టుకొని కేసులు నమోదు చేసిన సంఘటనలు ఉన్నాయి..ఏజన్సీ ప్రాంతంలో నకిలీ నోట్ల చలామనీ వ్యవహారం గత కొంతకాలంగా గుట్టుగా సాగుతుందని బహిరంగ ఆరోపనలు వినిపిస్తున్నాయి.ఈ అక్రమ వ్యాపారంలో బహిరంగ మార్కెట్ లో వ్యాపారం నిర్వహించే ఒకరిద్దరు వ్యాపారులు ధాన్యం కొనుగోలు దారులు కొందరు రైతులు చిరు వ్యాపారులు ఉన్నట్లు ఆరోపనలు ఉన్నాయి.వ్యవసాయ సీజన్ మొదలైన క్రమంలో ఈ చీకటి వ్యాపారం మరింత ముమ్మరంగా సాగుతున్నట్లు తెలుస్తుంది.నోట్ల మార్పిడిలో వ్యసనాలకు అలవాటు పడిన యువత కొందరు సంత వ్యాపారులు ఈ వ్యవహారంలో ఆరితేరినట్లు వినికిడి. అయితే ఏజన్సీ ప్రాంతంలో నకిలీ నోట్ల చలామనీ పై గతంలో వార్త దినపత్రికలో వరుస కథనాలు వెలువడ్డాయి.ఈ క్రమంలో పోలీస్ శాఖ నిఘా పెట్టి ఐదుగురు వ్యక్తులపై కేసులు నమోదు చేసిన సంఘటన విదితమే.ఈ సమయంలో నోట్ల చలామనీలో కొందరు గద్దలు ( నోట్ల మార్పిడీ దారులు ) సర్దుకోవడంతోపాటు స్థానిక పోలీసులకు తమకున్న శాఖపరమైన పనివత్తిడిలో పడి ఈ వ్యవహారంపై పెద్దగా దృష్టిసారించలేకపోయారు.కొంతకాలం నకిలీ నోట్ల వ్యవహారం వెలుగులోకి రాకుండా గుట్టుగా సాగింది.

**అమాయక ఆదివాసీలే లక్ష్యం..**

ఏజన్సీ ప్రాంతంలోని అమాయక ఆదివాసీలు కూలీలనే టార్గెట్ చేసి కొందరు నకిలీ నోట్ల చెలామణి చేస్తున్నారని తెలిసింది.వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న క్రమంలో రోజువారి కూలీలకు మిర్చి కోతలకు వచ్చే ఆదివాసీల ద్వారా నోట్ల చెలామనీ చేస్తున్నారని ఆరోపనలు ఉన్నాయి.కొందరు వ్యాపారులకు సీజన్ లో నకిలీ నోట్లు అధికంగా వచ్చినట్లు తెలిసింది.ఎక్కువగా 500 రూపాయల నోట్లు అధికంగా వచ్చినా వ్యాపారులు గోప్యత పాటించి వాటిని ఎదోరకంగా మర్పిడి చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.మరి కొంత మంది నకిలీ అని తేలినా ఏం చెయ్యాలో తెలియని పరిస్థితి లో వాటిని చింపి పడవేస్తున్నారు.ప్రతి ఏడాది ఏజన్సీ ప్రాంతంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్న చెలామనీ అవుతున్నట్లు స్పష్టం అవుతుంది.

**హద్దులు దాటి ఏజన్సీలోకి**

గోదావరి పరివాహక ప్రాంతంలోకి దేశ రాష్ట్ర సరిహద్దులు దాటి ఏజన్సీలోకి నకిలీ నోట్లు ప్రవేశిస్తున్నట్లు కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ తతంగం అక్కడక్కడ గుసగుసలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా బంగ్లాదేశ్ చత్తీస్‌గఢ్ ఒరిస్సా రాజమండ్రి విజయవాడ తదితర ప్రాంతాల నుండి ఇవి వస్తున్నట్లు ఆరోపనలు ఉన్నాయి.గతంలో ఏజన్సీ ప్రాంతంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో ఇవి ఎక్కువగా సరఫరా అయినట్లు తెలిసింది.ఈజీ మనీకి అలవాటు పడ్డ కొందరు ప్రభుద్దులు దొడ్డిదారిలో ఇప్పటికే కోట్లకు పడగెత్తినట్లు బహిరంగ ఆరోపనలు ఉన్నాయి..వీరిలో కొంతమంది వ్యవసాయ రైతులు మరికొందరు వ్యాపారులు ఉన్నట్లు వినికిడి.గత కొన్ని సంవత్సరాలుగా భారీ ఎత్తున వ్యవసాయం చేసినా ఎటువంటి లాభాలు ఆశించని రైతాంగం..నకిలీ నోట్ల చలామణి దారులు మాత్రం ఉన్నట్లు ఉండి కోట్లకు పడగెత్తడంతో వారిలోవారే చెవులుకొరుక్కోడం ఈ ప్రాంతంలో పరిపాటిగా మారింది...

**నిఘా పెడితే వెలుగులోకి చీకటి కోణాలు..**

ఏజన్సీ ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా నకిలీ నోట్ల చలామనీ చేస్తున్న కేటుగాళ్లపై నిఘా వర్గాలు దృష్టి సారిస్తే నకిలీల బండారం బట్టబైలు కానుంది.గడిచిన మూడు నాలుగు ఏళ్లలో ఈ ప్రాంతంలో కోట్లాది రూపాయలు పోగేసుకున్న కొందరు వ్యాపారులు మరి కొందరు రైతులపై నిఘా వర్గాలు దృష్టిసారించాలి...లేదంటే నకిలీల దందాకు అమాయక ఆదివాసీలతోపాటు సామన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితి నెలకొంది.. వినియోగ దారుల నుండి స్థానిక బ్యాంకులలో అప్పుడప్పుడు ఒకటి రెండు నోట్లు దర్శనం ఇస్తున్న వాటిని బ్యాంకు ఆధికారులు వాటిని స్వాధీనం చేసుకొని నిర్వీర్యం చేస్తున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఏది ఏమైనప్పటీ దేశ ఆర్ధిక వ్యవస్థను అతలాకుతం చేసే నకిలీ నోట్ల వ్యవహారంపై అందుకు సంభందించిన అధికారులు దృష్టిసారించి నకిలీ నోట్ల చలామనీ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే అమాయక ప్రజలు ఆర్ధిక ఇబ్బందులు ఎదుర్కొనాల్సి న పరిస్థితి తలెత్తే అవకాశంలేకపోలేదు.

## అక్రమ ఇటుకబట్టీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇక్కడ గిరిజనేతరులెవరైనా ఇలాంటి వ్యాపకాలు నిర్వహించాలంటే ఈ పెసా తీర్మానాలు వగైరా నిబంధనలన్నీ అనివార్యం. అవేమీ ఉండవు. పంచాయతీవారు ఎన్ఓసీలు ఇచ్చేసారు. తదనుగుణంగా విద్యుత్ కనెక్షన్లు పుట్టుకొచ్చేస్తాయి. నిరంతరం బట్టీలు కాలుతుంటే విపరీమైన పొగ ప్రజలకు కంటకంగా మారింది. రోడ్డుమీద ప్రయాణించేవారికి దారి కనపడదు. నానా అవస్థలు పడుతున్నారు. అసలు ఇటుక బట్టీలకు ముందుగా అవసరమైంది "మట్టి". ఏజన్సీ ప్రాంతంలో ఈ మైనింగ్ ఎంత చట్టవిరుద్ధమో ఇప్పుడు గమనిద్దాం

**మట్టి తవ్వకాలకు అనుమతులు అనివార్యం**

ఏప్రాంతంలోనైనా మట్టిని తవ్వాలంటే అందుకు చాలా నియమాలున్నాయి. తెలంగాణా స్టేట్ మైనర్ మినరల్ కన్సెషన్ రూల్స్ 1966 ప్రకారం మట్టిని తవ్వాలంటే సంబంధిత శాఖ వద్ద లీజు లేదా పర్మిట్ అనేది తీసుకోవాలి. ఆ తర్వాత మాత్రమే అనుమతులు అందుతాయి. ఇందుకు మైనింగ్ ప్లాన్ అనేది ఒకటుంటుంది. ఏ భూమిని ఎంపిక చేసుకున్నాం, దాని విస్తీర్ణమెంత, ఒకవేళ అనుమతులు ఇస్తే దీన్ని దాటి వెళ్ళి అక్రమాలు సాగిస్తారా అనేదానిపై ఒక రిపోర్ట్ పగడ్బందీగా తయారవుతుంది. ప్రజల భద్రత కాలుష్యం ఆరోగ్య సమస్యలు ఇలా అనేక అంశాల్లో క్షుణ్ణంగా పరిశీలన ఉంటుంది. ముఖ్యంగా బాలకార్మికులతో పనిచేయించకూడదని ఈ చట్టం నిక్కచ్చిగా చెప్పింది. పైగా కారేపల్లి ప్రాంతం షెడ్యూల్డ్ ఏరియా. ఎవరో గిరిజనుల పట్టాపుస్తకాలు అడ్డుపెట్టేసి ఇంతకుమించిన అనుమతులు మాకేంకావాలనే విధంగా ఫోజులిస్తున్నారు. కానీ అలా జరగదు. గిరిజన ప్రాంతంలో గిరిజనుల తరపున మైనింగ్ చేయాలన్నా అందుకు పైన ఇప్పటిదాకా చెప్పిన తతంగమంతా పూర్తికావాలి. అది అంత తేలిక కాదు.

ఇవేమీ లేకుండానే యదేచ్ఛగా ఇటుక బట్టీలు కాల్చేస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. వీటినుంచి విడుదలయ్యే పొగతో అల్లాడిపోతున్నా రెవెన్యూగానీ పంచాయతీ వారు గానీ పట్టించుకోరు. అసలు ఈ వ్యవహారం తమదికాదన్నట్లుగా మొద్దునిద్ర నటిస్తున్నారు. ఇప్పటికైనా ఈ యంత్రాంగం స్పందించి అక్రమాల బట్టీలపై చర్యలు చేపట్టాల్సి న అవసరం ఉన్నది. బాలకార్మికులతో వెట్టిచాకిరీ చేయిస్తున్నారు దానిపైన కూడా నిఘా పెట్టాలి.

## వందశాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన ఏరియా

**- వివరాలు వెల్లడించిన ఏరియా**

**జీఎం శాలెంరాజు**

రుద్రంపూర్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:

సింగరేణి కొత్తగూడెం ఏరియా గత ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 143.50 లక్షల టన్నులకు గాను 144.18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని 100.5 శాతంతో సాధించడం జరిగింది. జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో ఏరియా జీఎం శాలెంరాజు మీడియాతో మాట్లాడుతూ... ఈ ఉత్పత్తి సాధనలో ప్రధాన పాత్ర పోషించిన జే.వి.ఆర్ ఓసి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి




లక్ష్యం 112 లక్షల టన్నులకు గాను 114.58 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని రక్షణతో సాధించి సింగరేణి సంస్థకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ఇలాగే రానున్న ఆర్థిక సంవత్సరాలలో కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ సింగరేణి అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కొత్తగూడెం ఏరియా నుండి ఉత్పత్తి అయిన బొగ్గును రోడ్డు ద్వారా 17.23 లక్షల టన్నులు, రైల్ ద్వారా 145.16 లక్షల టన్నులు మొత్తంగా 162.39 లక్షల టన్నులు బొగ్గు రవాణా జరిగినది. అదే విధముగా రానున్న ఆర్థిక సంవత్సరమునకు (2025-26) గాను పద్మావతి ఖని మైన్ కు 2.5 లక్షల టన్నులు, జే.వి.ఆర్. ఓసి2 ప్రాజెక్ట్ కు 116.00 లక్షల టన్నులు, కిష్టారం ఓసీ ప్రాజెక్ట్ కు 28.00 లక్షల టన్నులు అలాగే నూతనంగా అనుమతులు పొందిన వి.కే.ఓసికి 10.00 లక్షల టన్నులు గా నిర్ణయించి మొత్తంగా కొత్తగూడెం ఏరియా కు 156.50 లక్షల టన్నులను లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని చెప్పారు. నూతనంగా అనుమతులు పొందిన వి.కే.ఓసిఉ ప్రాజెక్ట్ నుండి బొగ్గు ఉత్పత్తి రానున్న మూడు నెలలలో ప్రారంభించేలా సంబంధిత అధికారులతో ప్రయత్నాలు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ఎస్ఓ టు ఎం. శ్రీరమేష్, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఏజీఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజీఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, డిజీఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు, డిజీఎం (ఐఈ) ఎన్. యోహాన్, ఏరియా వర్క్ షాప్ డిజీఎం (ఈ ఎం) టి. శ్రీకాంత్, సీనియర్ పి.ఓ. మజ్జి మురళి, ఎస్.ఈ. (ఐఈ) కే. రాధా నాగభూషణం, మేనేజ్మెంట్ ట్రైనీ (ఐఈ) వి. మణి సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ సాగర్, పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు

కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారి హయాంలో పార్టీకి పనిచేసిన సీనియర్ నాయకులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ సీతారాం నాయక్, భారత కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం సన్మానించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ... బీజేపీ పార్టీ పేద ప్రజల పార్టీ అని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రజల్లో బీజేపీ పార్టీ పట్ల ఎంతో నమ్మకం, అభిమానం ఉందని, ఇదంతా నాడు పనిచేసిన నాయకుల వల్లనే జరిగిందని అన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో ఖచ్చితంగా తెలంగాణలో బీజేపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులైన ఉపేందర్ సింగ్, లక్ష్మీ దంపతులు, ఎల్లంకి మురళీమోహన్, సుబ్బారావు, పైడిపాటి రవీందర్ మరియు సీనియర్ నాయకులను సన్మానించడం జరిగింది.తదనంతరం జరిగిన జిల్లా ముఖ్య పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు మండల అధ్యక్షులు, వివిధ మోర్చాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జీవికే మనోహర్,జంపన సీతారామరాజు, చింతలచెరువు శ్రీనివాసరావు, కుంజా ధర్మారావు, బాలరాజు, డాక్టర్ విజయ లక్ష్మి, పైడిపాటి రవీందర్, బాలునాయక్,గోడుగు శ్రీధర్, పసుమర్తి సతీష్, జల్లారపు శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన హెచ్ఆర్డీ జీఎంకు సన్మానం

కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:



నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హెచ్ఆర్డీ జీఎం రఘుపతిని ఐఎన్టియుసి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు రజాక్, పీతంబార్‌రావుల ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన హెచ్ఆర్డీ జీఎం రఘుపతికి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ పుష్పగుచ్చంతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. నాయకులు మాట్లాడుతూ... కార్మికులకు సంబంధించిన శిక్షణను త్వరగా పూర్తిచేయాలని, అప్రెంటిస్ల వేతనాలని వెంట వెంటనే చెల్లించాలని ఇంకా అనేక విషయాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, సెంట్రల్ సెక్రటరీ అభిషేక్, ఐఎన్టీయూసీ నాయకులు విష్ణురెడ్డి, గోపు కుమారస్వామి, గౌస్, కలువల శ్రీనివాస్, నాగుల శంకర్, అదేం రాజు, ఠి. శ్రీనివాస్, సురేష్, సురేందర్, కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్లు, నాక్సి, రాజేందర్ పాల్గొన్నారు

## పద్మావతి ఖనిని తనిఖీ చేసిన నూతన డైరెక్టర్ (పా)

కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:



నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) డైరెక్టర్ (పా) కే. వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖనిని తనిఖీ చేశారు. మైన్‌లో బొగ్గు ఉత్పత్తి వివరాలను మైన్ మేనేజర్, ఏజెంట్‌తో సమీక్షించడం జరిగింది. మైన్ లోని సర్ఫేస్ టన్నెల్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం వారు అండర్ గ్రౌండ్ మైన్ నందు దిగి మన్ రైడింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ పని స్థలాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. కంటిన్యూషన్ మైనర్ వర్కింగ్ కండిషన్స్‌ను సంబంధిత అధికారులతో చర్చించి కంటిన్యూషన్ మైనర్ పనితీరును మెరుగుపరుచుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి సీఎం సెక్షన్ వారికి సలహాలను సూచనలను ఇచ్చారు. మైన్‌లో బొగ్గు ఉత్పత్తి ని పెంచుటకు ఎల్ హెచ్ డి యంత్రాలను పెంచాలని ఏజెంట్, మేనేజర్ అడగగా అందుకు డైరెక్టర్ సానుకూలంగా స్పందించి యంత్రాలను పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు, జీఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ తివారి, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, మేనేజర్ శ్యాం ప్రసాద్, సర్వేయర్ ఏం ప్రదీప్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదంలో వ్యక్తి సజీవ దహనం


## - 5.లక్షల ఆస్తి నష్టం

**చంద్రుగొండ, అన్నపరెడ్డిపల్లి ప్రభాతవార్త :**



మృతుని ఫైల్ ఫోటో

మండలంలోని బుధవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో వ్యక్తి సజీవ దహనం అయిన ఘటన చోటుచేసుకుంది వివరాల్లోనికి వెళితే ఎర్రగుంట గ్రామ శివారు తాలూకా దారు బంజరులో షేక్ గౌస్ పాషా అనే ఇంట్లో షార్ట్ సర్క్యూట్ తో బుధవారం రాత్రి సుమారు 11 నుండి 12 గంటల సమయంలో ఒక్కసారిగా మంటలు వచ్చి పూరింటికి అంటుకోవడంతో గౌస్ తో పాటు మరో వ్యక్తి ఆ ఇంట్లో నిద్రిస్తుండగా మంటలను చూసిన వారు అరుసుకుంట బయటకు రావడంతో గౌస్ పాషా(35) మానసిక వికలాంగుడు కావడంతో బయటికి రాలేక మంటల్లోనే చిక్కుకొని సజీవ దహనం అయినాడు అంటూ కుటుంబ సభ్యులు తెలిపారు మంటల్లో



మంటల్లో సజీవ దహనం అయిన వ్యక్తి ఎస్.కె గౌస్ పాషా

సర్వం కోల్పోవడంతో పాటు నగదు 30000 పైగా కాలిపోయినట్లు తెలిపారు పక్కనే ఉన్న మరో ఇంటికి మంటలంటుకోవడంతో ఆ ఇంట్లో కూడా సర్వం కాలిపోయినట్లు తెలిపారు మంటలు ఆర్పేందుకు అగ్ని మాపక్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో రావడం ఆలస్యం కావడంతో గ్రామస్తులు గ్రామంలోనే ఉన్న పంచాయతీ వాటర్ ట్యాంకర్ ద్వారా మంటలను అదుపు చేసినారు అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న తాసిల్దార్ ఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి ఒక్కో కుటుంబానికి రూ.5000, 30 కేజీల రైస్‌తో పాటు నిత్య అవసర సరుకులు అందజేసినారు.

# అర్హులైన జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాల సాధనే ప్రెస్ క్లబ్ ధ్యేయం

## - పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్

**పాల్వంచ, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:**

గత అనేక సంవత్సరాలు గా పాల్వంచ లో జర్నలిస్ట్ వృత్తి లో ఉంటూ, నివసించేందుకు సరి అయిన నీడ లేని అర్హులైన జర్నలిస్టు సోదరులకు ఇళ్ల స్థలాల సాధనే ద్యేయం ప్రెస్ క్లబ్ కమిటీ పని చేస్తుందని స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బురామ్, లెనిన్ అన్నారు. గురువారం పాల్వంచ ప్రెస్ క్లబ్ లో మొదటి సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గత నెల 17న ప్రెస్ క్లబ్ నూతన కమిటీ కోసం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులు గా అనుమలగుర్తి అబ్బురామ్ (ఆంధ్ర జ్యోతి), ప్రధాన కార్యదర్శి గా సంగీతం లెనిన్ (ఆంధ్రజ్యోతి), కోశాధికారిగా గాడేపల్లి వీరభద్రం (ప్రజా జ్యోతి), ఉపాధ్యక్షులుగా జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్ ఎన్నికైన విషయం పాఠకులకు తెలిసిందే. అయితే రెండు నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలన్న ఉద్దేశ్యం తో ప్రెస్ క్లబ్ గురువారం అత్యవసర సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసిపట్టణ సీనియర్ పాత్రికేయు లైన ఎం.డి. జైనుల్లా బుద్దీన్ ను గౌరవ అధ్యక్షులుగా, రాళ్లబండి కృష్ణమూర్తిలను గౌరవ సలహాదారుగా, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అబ్బు రామ్, లెనిన్ లు ఇతర పాత్రికేయుల కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టు కు ఇళ్ల స్థలాలు పొందేలా పోరాటాలను కొనసాగిస్తామన్నారు. ఇళ్ల స్థలాల సాధన కోసం తమ కమిటీ తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. సభ్యులందరి సహకారంతో ప్రెస్ క్లబ్ హుందాతనాన్ని పెంచే విధంగా మంచి కార్యక్రమాలను చేపడుతూ, అందరి సహకారంతో ముందుకు





సాగుతామన్నారు. ఇండ్ల స్థలాల తో పాటు ప్రతి జర్నలిస్ట్ కు హెల్త్ కార్డు అందేలా చూస్తామన్నారు. అదే విదంగా అక్రిడేషన్ కార్డు కూడ వచ్చేలా ప్రయత్నిస్తా మన్నారు. కలిసి కట్టుగా ఉంటూ, తమ సమస్యల సాధన కోసం ప్రెస్ క్లబ్ తో పాత్రికేయు లంతా కలిసి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జగదీష్, సహాయ కార్యదర్శి దారా శ్రీనివాస్, కోశాధికారి వీరభద్రం, సీనియర్ పాత్రికేయులు చంద్ర నరసింహారావు, ఇ రఘు, బాలినేని సత్యనారాయణ, పవన్, రవీందర్, పి పుల్లారావు, సోమేశ్, బి నాగేశ్వరరావు, నందిరాజు, బి రమేష్, ఎస్ డి నజీర్, కె మహేష్, ఏ వెంగళరావు, సందీప్, అల్లాడ రమేష్, ఎం ఏ రజాక్, పి వెంకటనారాయణ, అక్బర్, మస్నా శ్రీను, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గౌరవ అధ్యక్షులు జైనుల్లా బుద్దీన్, గౌరవ సలహాదారులు కృష్ణమూర్తి లను పలువురు పాత్రికేయులు అభినందించారు.

# దెందుకూరులో మాఇంటి మణిదీపం కార్యక్రమం



**మధిరరూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దెందుకూరు ఎస్సీకాలనీలో గురువారం మాఇంటి మణిదీపం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లికి స్వీట్‌బాక్సు అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఏసీడీపీవో కృష్ణశ్రీ, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు, పాఠశాల హెచ్‌ఎం శ్యామలరావు, వైద్యసిబ్బంది వెంకటేశ్వరరావు, లంకా కొండయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు టి.సుజాతకుమారి, సత్యవతి, అన్నపూర్ణ, జ్యోతికుమారి, అంగన్‌వాడీ టీచర్లు పగిడిపల్లి సావిత్రి, పగిడిపల్లి కృపమ్మ, ఎన్.విజయలక్ష్మి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# సీఎంవోను కలిసిన ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు



**కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్థుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సీఎంఓగా నియమితులైన సీఎంవో డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్‌ను కలిసి పూల బోకే, శాలువాతోఘనంగా సన్మానం చేయటం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ఆంతోటి నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, గోనె శ్రీకాంత్, మాలకొండయ్య. కలవల చంద్రశేఖర్, నాగరాజు, వంగపండ్ల సుమన్, బీసీ సంఘము తెలంగాణ స్టేట్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# అదుపుతప్పి రామభక్తుల ట్రాక్టర్ బోల్తా

## - ముగ్గురికి తీవ్ర గాయాలు

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:**



భద్రాచలం శ్రీ సీతారామకల్యాణం తిలకించేందుకు పాదయాత్రగా వెళ్తున్న భక్తుల ట్రాక్టర్ గురువారం మండల పరిధిలోని ఆసుపాక సమీపంలో అదుపుతప్పి బోల్తా పడింది. ఎపిలోని చాగళ్ళు, దారవరం గ్రామాలకు చెందిన భక్తులు పాదయాత్రగా భద్రాచలం వెళ్తున్న క్రమంలో మండలంలోని ఆసుపాక సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో అందులో ఉన్న కూచిపూడి మంజు కాలు విరిగిపోగా, పాలకుర్తి గంగా భవాని, కొండపల్లి శ్రీనివాసరావులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.





# పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలి

## - సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**మధిరరూరల్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో భాగంగా రైతులందరికి పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రైతులకు రూ.రెండులక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగక, రైతుభరోసా అందక అప్పుల బాధతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కూలీలు, పేద మహిళలకు రూ.2500 భృతి ఇవ్వాలని, కూలి భరోసా కింద సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని, అర్హులందరికి ఇండ్లు, ఇండ్లస్థలాలు, రేషన్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వృద్ధులు, ఒంటరిమహిళలకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్లు అందజేయాలన్నారు. అతి తక్కువ వేతనాలతో విద్యార్థులకు మధ్యాహ్నభోజనం అందిస్తున్న వర్కర్లకు రూ.పదివేల వేతనంతోపాటు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాంబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు శీలం నర్సింహారావు, పాపినేని రాంనర్సయ్య, మందా సైదులు, పడకంటి మురళీ, మందడపు ఉపేంద్ర, వూట్ల శంకర్‌రావు, వడ్రాణపు మధు, ధనలక్ష్మీ, చేయగొండి వెంకాయమ్మ, పుచ్చకాయల కిషోర్, సాగి వెంకటరామా, నాయుడు శ్రీరాములు, దొంతి వీరాచారి, అంకె శివయ్య, కాలసాని కృష్ణ పాల్గొన్నారు.

## నేటి నుండి బ్రహ్మోత్సవాలు

*బూర్గంపహాడ్ ,ఏప్రియల్ 4,ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలోని కొలువై ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు మురళీకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో నేటి నుండి బ్రహ్మోత్సవాల కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయని ఆలయ కమిటీ గురువారం తెలిపారు . సాయంత్రం గం 6:30 గంటలకు సభాప్రార్ధన, స్వస్తి వాచనం, విశ్వక్సేన ఆరాదన. పుణ్యాహవాచనం, రక్షాబంధనం, ఋుత్విక వరణం దీక్షా దారణ, మృత్సంగ్రహణం, అంకురార్పణ కార్యక్రమం చేసి నివేదన అందించి హారతి స్వామివారికి అందించి భక్తులకు తీర్ధప్రసాదాలు అందిస్తారు. 5 వ తేదీ ఉదయం 6గంటలకు సుప్రభాత సేవ, ఆరాదన, ప్రాభోదాకి, మంగళ శాసనము, ద్వార తోరణం. ద్వజకుంభ ఆరాధనలు, మూర్తి కుంభ ఆరాదణ, అగ్ని ప్రతిష్ఠ, మూల మంత్ర, మూర్తి మంత్రహోమాలు పూర్ణాహుతి, ద్వజారోహణం, స్వామి వారికి మంగళ స్నానములు గావిస్తారు అనంతరం భక్తులకు పెద్ద ప్రసాదాలు అందిస్తారు. సాయంత్రం 6 గం లకు విష్ణు సహస్రనామపారాయణం, అగ్నిముఖము, మూర్తి గాయత్రి హోమాలు, దేవతాహ్వానము, పూర్నహుతి, బలిహరణము, నివేదన, హారతి, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తారు. 6వ తేదీ ఉదయం ద్వార తోరణ, ధ్వజకుంభ ఆరాదనలు, మూల మంత్ర హవనాలు, ఆంతరంగీక యాగశాల అర్చన. శ్రీ సీతారాముల కళ్యాణం ఉదయం గం 10:30 గంటలకు ప్రారంభమవుతుంది. కళ్యాణం అనంతరం మహా అన్న ప్రసాద వితరణ ఉంటుందని. సాయంత్రం మూర్తి కుంభ ఆరాదన, అర్చనలు, మూలమంత్ర హవనములు, పూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి, కోలాటములతో ఊరేగింపు నిర్వహిస్తారు. 7వ తేదీ ఉదయం ద్వారా తోరణం ధ్వజ కుంభ ఆరాధనలు శ్రీ లక్ష్మి హోమము మహా పూర్ణాహుతి మూర్తి కుంభ ఉత్వాసన కుంభ ప్రోక్షణ శ్రీ చక్రస్నానం (అవబృంద స్నానం), నివేదన, తీర్థ ప్రసాద గోష్టి, సాయంత్రం 4 గంటలకు ధ్వజ ఉద్వాసనం శ్రీ పుష్పయాగం ద్వాదశ ఆరాధనలు, సప్తవరణం మహాదాశీర్వచనం, పవళింపు సేవ. ఉత్సవ పరి సమాప్తి తో ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొన్నారు. భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు దౌపాటి కృష్ణమూర్తి , మొండిద్దుల వెంకటేశ్వర రెడ్డి, ఎడమ కంటి పిచ్చిరెడ్డి ,పాలెం లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్రంలో షెడ్యూల్డ్ తెగలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాసం పథకం ప్రకటించిందని, ఈ పథకం కింద గిరిజన నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళికలను ఆమోదించడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాలో ఉన్న అర్హత మరియు ఆసక్తిగల గిరిజన నిరుద్యోగులు హెచ్‌టీటీపీఎస్://టీజీవోబీఎంఎంఎస్ఎన్ఈడబ్ల్యూ.సీజీజీ.జీవోవి.ఇన్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తులు నమోదు చేసి, ఆన్లైన్ ఫారం తో పాటు సంబంధిత పత్రములు జత చేసి ఎంపీడీవో/మున్సిపల్ కార్యాలయంలో ఈనెల 14వ తేదీ లోపు సమర్పించాలని ఆయన అన్నారు. లేదా రాజీవ్ యువ వికాసం పథకం యొక్క దరఖాస్తు ఫారం ఎంపీడీవో/మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నవని, అట్టి దరఖాస్తు ఫారం ను నింపి సంబంధిత పత్రములను జతచేసి ఏప్రిల్ 14వ తేదీ లోపు సంబంధిత ఎంపీడీవో/మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. మరిన్ని వివరాల కొరకు మీ పరిధిలోని ఎంపీడీవో/మున్సిపల్ కార్యాలయంలలో సంప్రదించగలరని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలోని ఎంపీడీవోలు/మున్సిపల్ అధికారులు రాజీవ్ యువ వికాసం పథకం గురించి గిరిజన నిరుద్యోగ యువకులకు తెలిసేలా మీ మండల పరిధిలో ముమ్మరంగా ప్రచారం జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

## విద్యార్థులపై అక్రమంగా లాఠీచార్జీలు అరెస్టులను ఖండిస్తున్నాం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*

గత మూడు రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రేవంత్ రెడ్డి సర్కారు అక్రమంగా విద్యార్థులను భయభ్రాంతులను గురి చేస్తూ లాఠీ ఛార్జ్ చేస్తూ ఏదో ఒక విధంగా భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తున్నారని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి, యువజన సంఘాలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాపాడాలి అని మూగజీవాలు మొత్తుకున్నా ప్రకృతిని నాశనం చేయడం కోసం రేవంత్ రెడ్డి సర్కార్ కంకణం కట్టుకుందని ఆరోపించారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములు కాపాడాలని రాష్టవ్యాప్తంగా సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలని బిఆర్ఎస్ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొలిపాక శివ, నియోజవర్గ నాయకులు కీసరి యువరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు ఆకోజు పృథ్వి, జాగు సాయిరాం, గొల్ల గణేష్, రోహిత్ పాషా ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పేదలందరికీ సన్న బియ్యం .... కాంగ్రెస్ తోనే అభివృద్ధి**

*చర్ల : ఏప్రిల్ 3, ప్రభాతవార్త*



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని నిరుపేదలందరినీ సన్నబియ్యం అందిస్తున్నామని వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంఎల్ ఏ తెల్లం వెంకట్రావు అన్నారు.గురువారం చర్లలోని చౌక దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసి పేదలకు బియ్యాన్ని పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.అనంతరం తహసీల్దారు కార్యాలయంలో కళ్యాణి లక్ష్మి చెక్కులను అందించారు.39 మంది లబ్ధిదారులకు రూ.39,04524 విలువైన చెక్కులను పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసరావు డిప్యూటీ తహసీల్దారు ఆర్.ఐలు సత్యనారాయణ, వరలక్ష్మి, పిఏసిఎస్ అద్యక్షులు పరుచూరి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ ,పులిగుండాల మాజీ సర్పంచ్ సోడి చలపతి, ఇందల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన భద్రాచలం బార్ అసోసియేషన్ సభ్యులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



నూతనంగా ఎన్నికైన భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, కార్యవర్గ సభ్యులు కొత్తగూడెంలో జిల్లా జడ్జి వసంత్ పాటిల్‌ను వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా జడ్జి వసంత్ పాటిల్‌ను భద్రాచలంలో జరగనున్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కల్యాణానికి రావాల్సింగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు.నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ సభ్యులకు జిల్లా జడ్జి వసంత్ పాటిల్ అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బార్ వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్,జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాస చారి,కోశాధికారి పేరాల నాగరాజు,సంయుక్త కార్యదర్శి శారద పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్ ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపీడీవో జమలారెడ్డి**

*బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 4,ప్రభాతవార్త:*




రాజీవ్ యువ వికాసం పథకం హెల్ప్ డెస్క్ ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాజీవ్ యువ వికాస్ పథకం హెల్ప్ డెస్క్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ చెందిన వారు ఆన్లైన్ సెంటర్లు చేసుకున్నటువంటి రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తులు మండల పరిషత్ కార్యాలయంలో ని ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ సెంటర్లో స్వీకరించడం జరుగుతుందన్నారు. ఎవరైనా మిగిలినవారు తమ వద్ద రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు పత్రాలు అందించడం జరుగుతుందని అట్టి వాటిని తీసుకొని ఆన్లైన్ చేయించుకొని దరఖాస్తును మావద్ద ఇవ్వగలరని సూచించారు. ఈనెల 14 వరకు గడువు ఉండటంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకంపై ఎలాంటి సమాచారం కావాలన్నా నేరుగా తమని సంప్రదించగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ రవీందర్ బాబు,రమేష్ ,వంశి ,ఇంచార్జ ఎంపీఓ బాలయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు భద్రాద్రిలో మంత్రి తుమ్మల పర్యటన

*భద్రాచలం, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం భద్రాచలంలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు సుభాష్ నగర్ కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మాణం చేపడుతున్న కరకట్ట పనులను పర్యవేక్షించనున్నారు. అనంతరం 10:30కు మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం, పట్టాభిషేకం సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించనున్నారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వివిధ శాఖల అధికారులతో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం మరియు పట్టాభిషేకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.




## పర్ణశాల దేవస్థానంలో ఘనంగా గరుడాధివాసం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల దేవాలయంలో జరుగుతున్న శ్రీరామనవమి తిరుకళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గరుడాదివాసం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. స్వర్ణ సలాఖతో గరుడ స్వామివారి కుడి కన్ను రజత సలాఖతో స్వామివారి ఎడమ కన్నును దృష్టి దోషాల నిర్మూలన చేయడం జరిగింది.ఇదే నేత్రోన్మీలనం అనే, ప్రధాన ఘట్టంగా పరిగణించనున్నట్లు అర్చకస్వాములు వెల్లడించారు. తదుపరి గరుడ హోమం, ప్రతిష్ట చేయబోవు బలిపీఠములకు, పున: ప్రతిష్ట చేయబోవు ఆంజనేయ స్వామివారికి ప్రాణప్రతిష్ఠ హోమం, శాంతి హోమం, తత్వ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతాపం భార్గవాచార్యులు, కారంపూడి కిరణ్ కుమార్ ఆచార్యులు, వెంకటాచార్యులు, భరద్వాజ ఆచార్యులు, రాజగోపాలాచార్యులు, నరసింహాచార్యులు పాల్గొనగా.. ఆలయ ఇంచార్జ్ అనిల్ కుమార్ పర్యవేక్షించారు.

## భద్రాద్రి దేవస్థానంలోని ఎస్పీఎఫ్ సిబ్బందికి ఫైర్‌సేఫ్టీమాక్‌డ్రిల్

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో విధులు నిర్వర్తిస్తున్న స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) పోలీసులకు గురువారం అగ్నిమాపక శాఖ అధికారులు ఫైర్ సేఫ్టీ అంశంపై దేవస్థానం ఆవరణంలో గల చిత్రకూటమండపం ఎదురుగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదం సంబవించే చేపట్టాలని రక్షణ చర్యల గురించి అగ్నిమాపక శాఖ అధికారి భద్రాచలం జీ.శ్రీనివాస్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్స్ గుంజా శ్రీను, నరసింహా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డా.తెల్లం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలో సీతానగరం గ్రామంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమాన్ని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ..రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదప్రజలకు పోష్టకాహారం అందించాలని ఉద్దేశంతో ప్రతి ఒక్క రేషన్ షాపుల్లో సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, ఆర్ఐ నరసింహారావు, భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలియో వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సహాయం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం పెద్ద బండి రేవు గ్రామానికి చెందిన కురసం సమ్మక్క ఆమె తమ్ముడు పుట్టుకతో పోలియో వ్యాధితో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్న అరుణాచలం నుంచి నిత్యవసర వస్తువులు, బియ్యం, బట్టలు, కూరగాయలు, సుమారు రూ.4వేల విలువ చేసి సామాగ్రిని అందజేశారు. అదేవిధంగా ఉప సమన్వయకర్త చిరంజీవి మరో రూ. 5వేలను అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు శివనాగ స్వామి, చిన్నా అరుణాచలం సేవా విభాగం ఉప సమన్వయకర్త కందగట్ల చిరంజీవి, అరుణ సేవా గణాలు భార్గవ్ కృష్ణ ,నవీన్ రెడ్డి ,మహేష్ పాల్గొన్నారు..

## పారా లీగల్ వాలంటీర్స్‌ను అభినందించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి ఆదేశాను ప్రకారం పారా లీగల్ వాలంటీర్స్ బి.బిక్షమయ్య మరియు ఎం. జానకిరామ్ కాంట్రాక్టర్స్ కాలనీ పాల్వంచలో ఉన్న అగాపే స్కూల్ లో " మనో న్యాయ క్లినిక్ " ను ఏర్పాటు చేయడం జరిగింది. క్లినిక్ ను ఏర్పాటు చేయడం మొదలు అక్కడి సమస్యలను స్కూల్ టీచర్ క్రిసోలైట్ ను అడిగి తెలుసుకొని దరఖాస్తును స్థానిక మున్సిపల్ కమిషనర్ కు అందజేసి సమస్య పరిష్కారం అయ్యే అంత వరకు కృషి చేశారు. ఫలితంగా ఆగాపే స్కూల్ కు పైప్ లైన్ ద్వారా వాటర్ ట్యాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం వారిని ప్రత్యేకంగా అభినందించారు. పారా లీగల్ వాలంటీర్స్ తమ కార్యక్రమాలను సేవాభావం తో మరింతంగా విస్తృత పరచాలని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## జిల్లా పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలను తిరిగి పొందడానికి ఆరు నెలల గడువు

**- గడువుసరైన పత్రాలు చూపించి యజమానులు తమ వాహనాలను తిరిగి పొందవచ్చు**

**- మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రావు**

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:

పలు కేసులకు సంబంధించి జిల్లా పోలీసుల ఆధీనంలో ఉన్న వాహనాలను తిరిగి పొందడానికి ఆరు నెలల గడువుసరైన పత్రాలు చూపించి యజమానులు తమ వాహనాలను తిరిగి పొందవచ్చునని మోటార్ వాహనాల అధికారి సుధాకర్‌రావు తెలిపారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులతో సంభంధం ఉన్న 116 ద్విచక్ర వాహనాలు, 10 ఇతర వాహనాలు జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ అయిన హేమచంద్రపురంలో ఉంచడం జరిగిందని జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి ఓ.సుధాకరరావు తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించి సరైన



పత్రాలను చూపించి తమ వాహనాలను ఈ రోజు నుండి 6 నెలల లోపు పొందవచ్చునని గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పోంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల ప్రకారం ఈ అన్‌క్లైమ్ వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచడమైనదని తెలిపారు. కావున ఇట్టి వాహనాల యజమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మోటార్ వాహనాల అధికారి కోరారు.

## దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని చెప్పారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య 1927 లో ఉమ్మడి వరంగల్ జిల్లా కడివెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో జన్మించారని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమని చెప్పారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కొరకు మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికి తెలియాలని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవి మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నవమికి వచ్చే భక్తుల సౌకర్యార్థం పటిష్టమైన చర్యలు

**- అన్ని వివరాలు తెలిపే క్యూఆర్ కోడ్ ఏర్పాటు**

**- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు**

కొత్తగూడెం క్రైం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:

శ్రీ రామనవమి మరియు పట్టాభిషేక మహోత్సవానికి విచ్చేయు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. ఈ నెల 6, 7 తారీఖులలో భద్రాచలంలో జరగనున్న శ్రీరామనవమి, పట్టాభిషేక మహోత్సవానికి ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ శాఖ తరపున పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఇందులో భాగంగానే పార్కింగ్ స్థలాలు,కళ్యాణ మంటపం,సెక్టార్లు మరియు లడ్డూ,తలంబ్రాల కౌంటర్ల వద్దకు భక్తులు సులభంగా కనుగొని అక్కడికి చేరుకునే విధంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఒక క్యూఆర్ కోడ్ ను, ఆన్లైన్ లింకును రూపొందించడం జరిగిందని తెలిపారు. ఈ ఆన్లైన్ లింకు ద్వారా నవమి, పట్టాభిషేక మహోత్సవ తేదీలలో భద్రాచలంలో భక్తులు సులభంగా వారు చేరుకోవాల్సిన స్థలాలకు చేరుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా సుమారుగా 2000 మంది పోలీసులతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అన్నారు. కావున భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసు వారికి సహకరించగలరని కోరారు. అదే విధంగా ఆ రెండు రోజులు పాటు భక్తులకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పోలీసు వారు విధించే ఆంక్షలకు భద్రాచలం పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.







**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## పారా లీగల్ వలంటీర్లతో సమీక్షా సమావేశం

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి**

కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:



పారాలీగల్ వాలంటీర్లతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. మార్చి నెలకు సంబంధించి పారా లీగల్ వాలంటీర్స్ నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలో పారా లీగల్ వాలంటీర్ల బాధ్యత కీలకమని, న్యాయాన్ని మరింత చేరువ చేయడం కోసం తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని తెలిపారు. కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా పిల్లల ఆశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలను మరియు మానసిక వికాస కేంద్రాలలో క్లినిక్ ను ఏర్పాటు చేసి పారా లీగల్ వాలీంటర్లు అక్కడ సందర్శించి వారికి ఉన్న సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం పాటుపడాలని అన్నారు. ఏదైనా న్యాయ సంబంధ అంశాలను ఉన్నట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొత్తగూడెం వారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు.పారా లీగల్ వాలంటీర్స్ ప్రజలకు వారధిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా



కొత్తగూడెం లీగల్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు మంగళవారం తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రాఘవయ్య వాహన తనిఖీ చేయుచుండగా పాల్వంచ టౌన్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రెండు కేసులలో జరిమానా చెల్లించారు.

# టీజీ జెన్కో ఆరవ దవ నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

**- ఆరవ దశ నిర్మాణ కార్మికులకు బీఎస్పీ అండగా ఉంటుంది**

**- జిల్లా అధ్యక్షుడు తడికల శివకుమార్**



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ఆవరణలో టీజీ జెన్కో ఆరవ దశ నిర్మాణ కార్మికులు చేపట్టిన సమ్మె శిబిరాన్ని బీఎస్పీ నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బీఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తడికల శివకుమార్ మాట్లాడుతూ... 2008 నుండి 2013 వరకు జరిగిన ఆరవ దశ నిర్మాణ కార్మికులకు జెన్కో వారు నాడు దశలవారీగా ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని ఆ హామీనీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు 12 సంవత్సరాల నుండి కార్మికులు ఉపాధి కల్పించమని అడుగుతుంటే జెన్కో యాజమాన్యం కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదని అన్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గానీ కార్మికుల సమస్యలు పరిష్కరించే దాంట్లో విఫలం అయ్యారని విమర్శించారు. కార్మికులను ఓట్లు అడిగినప్పుడు ఉన్న ఉత్సాహం కార్మికుల సమస్యల పరిష్కరించడంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నాయకులకు లేదని దుయ్యబట్టారు అనేక చట్టాలు కార్మికులకు అనుకూలంగా ఉన్నప్పటికీ కూడా కార్మికులు దిక్కులేని వారిగా ఉంటున్న పరిస్థితి ఈ ఆధిపత్య కులాల ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రభుత్వాల హయాంలో నెలకొన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్, పాల్వంచ మండల బీఎస్పీ అధ్యక్షులు కోల్లపూడి ప్రవీణ్ పార్టీ నాయకురాలు వద్ద గూగులోత్ సరోజ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ప్రకృతిని జీవరాసులను హరిస్తారా

**- ముఖ్యమంత్రికి జ్ఞానోదయం చేయండి**

**- బిఆర్ అంబేద్కర్‌కు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ యువజన విభాగం విద్యార్థి విభాగం**



చంద్రుగొండ ప్రభాతవార్త : కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పచ్చటి ప్రకృతిని అలాగే వందల సంఖ్యలో ఉన్న జీవరాశులను హరిస్తారా ముఖ్యమంత్రి అంటూ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం, విద్యార్థి విభాగం, యువత ప్రశ్నించింది. బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ధ్వంసము చేయడాన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత స్వలాభం కోసం హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ లో విస్తరించిన ప్రకృతిని జీవరాసులను విధ్వంసం చేస్తూ జీవరాసుల స్వేచ్ఛను హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతిని విధ్వంసం చేయొద్దని విద్యార్థులు ప్రయత్నిస్తున్నప్పటికీ విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జి చేయడంతో పాటు, వారిపై అక్రమ కేసులు కూడా పెట్టారని ఇది ముమ్మాటికి హేయమైన చర్య అన్నారు. ముఖ్యమంత్రి ఎవరు చెప్పిన వినకపోవడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం ఇచ్చి అతని జ్ఞానోదయం చేయాలని వినతి పత్రం ఇచ్చి కోరడం జరిగిందన్నారు. ఇప్పటికైనా చట్టసభలను గౌరవించి ముఖ్యమంత్రి నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా యువజన నాయకులు బడికల శ్రావణ్ కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఉప్పతల గణేష్, మండల యువజన మైనారిటీ నాయకులు సయ్యద్ యాకుబ్, జిల్లా మైనారిటీ నాయకులూ సయ్యద్ బాద్ షా, టౌన్ యూత్ నాయకులు షెక్ చోటు, మండల యూత్ ఉపాధ్యక్షులు మంద అనిల్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు భుక్య లింగ్య నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మెడా మోహన్ రావు టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన కూడల్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

**- మున్సిపల్ కమిషనరును ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని**



కొత్తగూడెం, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కమిషనరును ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్, పాల్వంచ కమిషనరైన సుజాతకు మంగళవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా వేలాది మంది భక్తులు భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చి పోతుంటారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర గ్రామాల నుంచి వివిధ పనులపై కొత్తగూడెం జిల్లా కేంద్రానికి, పాల్వంచ పట్టణానికి వచ్చే ప్రజలు తాగునీరు కోసం ఇబ్బందిపడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సూచించారు.

# చలివేంద్రం ప్రారంభం



లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రధాని రహదారి పక్కన సూరపనేని కృష్ణకిషోర్, దేవభక్తిని రవీంద్రబాబు జ్ఞాపకార్థం మానవసేవయే మాధవ సేవ, సర్వేజన సుఖినోభవంతు నానుడి పాటించే నానమ్మ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ గొల్లపూడి వెంకట సుబ్బమ్మ కుమారుడు, మనుమలు గొల్లపూడి ప్రకాశరావు, జగదీష్, వీరేంద్రచౌదరిల ఆద్వర్యంలో గురువారం ప్రారంభించారు. పుర ప్రముఖులు, యాత్రికులు, వాహనదారుల సౌకర్యార్థం దీనిని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరపనేని కృష్ణారావు, సీఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ వైవీ సురేష్, శ్రీనివాస్‌సింగ్‌లు పాల్గొన్నారు.




# పాత పాల్వంచలో అనాజ్ రైస్ ఇండస్ట్రీ(మిల్లు) ప్రారంభోత్సవం



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: పాత పాల్వంచకు చెందిన మహ్మద్ మోసిన్ ఆధ్వర్యంలో పాత పాల్వంచలో అనాజ్ రైస్ ఇండస్ట్రీ పేరుతో రైస్ మిల్లును నిర్మించారు. సుమారు 15 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ రైస్ మిల్లును గురువారం ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సతీమణి విమలాదేవి దంపతులు పాల్గొన్నారు. రైస్ మిల్లు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల దంపతులు రైస్ మిల్లు యజమానిని శాలువా, బొకేలతో సత్కరించి అభినందించారు. కొత్వాల మాట్లాడుతూ... పాత పాల్వంచలో భారీ వ్యయంతో రైస్ మిల్లు నిర్మించడం శుభపరిణామమని, దీని వలన ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో రైస్ మిల్లు యజమాని మహ్మద్ మోసిన్ తోపాటు యుసుబ్, సర్వర్, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి మధు, కందుకూరి రాము, సయ్యద్ యాకుబ్, సయ్యద్ వజీర్, సయ్యద్ నజీర్, ఖాజామియా, పులి సత్యనారాయణ, సయ్యద్ జానిమియా, సయ్యద్ ఖాజామియా, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి...

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త: హైదరాబాదులోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని ఆ భూములను యూనివర్సిటీ పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేయించాలని విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసుల్ని ఎత్తివేయాలని కోరుతూ ఖమ్మంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు మిగతా జిల్లా నాయకత్వ అక్రమ అరెస్టును ఖండిస్తూ గురువారం పాల్వంచలోని గుడిపాడు లో నల్లజెండాలతో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా నాయకులు మంకెన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సెంట్రల్ యూనివర్సిటీ భూములు అవి ఆ విద్యాలయానికే చెందుతాయని వాటిని అమ్మకానికి పెట్టవద్దని కార్పొరేట్ శక్తులకు ఇవ్వొద్దని అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని దెబ్బతీయొద్దని వారన్నారు. భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులకు మద్దతుగా నిలిచి పోరాట నిర్వహిస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకత్వం, విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలని విద్యార్థులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆ భూములను ఆ విద్యాలయం పేరు మీద రిజిస్ట్రేషన్ చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐ ఎఫ్ టి యు, న్యూడెమోక్రసీ నాయకులు వై శ్రీను, కె నాగయ్య, లాజర్, సతీష్, మల్లేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వదులుకునేది లేదు: విద్యార్థి నాయకులు

**- రాష్ట్రవ్యాప్తంగా అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్**

**- హెచ్ సి యు భూములను అడవులను పరిరక్షించుకుందాం మన బాధ్యత**

ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండల మండల పరిధిలో గురువారం రోజున భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో సెక్రటేరియట్ ముట్టడి పిలుపు లో భాగంగా ముదిగొండ లో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సుధాకర్ అరెస్ట్ ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ. ప్రజా పాలనలో నిర్బంధాలు ఉండవని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ప్రజాపాలనలో ప్రజలకు విద్యార్థులకు గోడును వెలిబుచ్చే అవకాశం కల్పిస్తామని సింహాసనం ఎక్కి గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన



400 ఎకరాల భూములను లాక్కునే ప్రయత్నం చేయగా దానిని విద్యార్థులు అడ్డుకుంటే అర్ధరాత్రికి రాత్రే విద్యార్థులను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. అదేవిధంగా విద్యార్థుల ఫోన్లు లాక్కొని విద్యార్థులను రిమాండ్ కు తరలించడం అనేది హేయనీయమైన చర్య అని అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను విడుదల చేయాలని లేకపోతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తారని హెచ్చరించారు.

## ఆడపిల్లలు భారం కాకూడదు, వరంగా భావించాలి

బోనకల్, ప్రభాతవార్త:

ఆడపిల్లలు తల్లిదండ్రులకు భారం కాకూడదని వరంగా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టం అని తహసిల్దార్ అనిశెట్టి పున్నమి చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి, మండల ఆరోగ్య కేంద్ర వైద్యురాలు డాక్టర్ వేముల స్రవంతి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డబ్ల్యూ డి/సి డబ్ల్యూ, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బోనకల్ మెడికల్ ఆఫీసర్ ద్వారా "మా ఇంటి మణిదీపం " కార్యక్రమాన్ని మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో బలవంతపు కావ్య నరేష్ దంపతుల కు జన్మించిన పాపకు గురువారం మా ఇంటి మని దీపం కార్యక్రమాన్ని వారి ఇంటి వద్ద నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని వారి చేతుల మీదుగా నాయనమ్మ, బలవంతపు కావ్య దంపతులకు శాలువతో సత్కరించి, స్వీట్ బాక్స్ , ప్రశంస పత్రం పండ్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుటుంబంలో ఆడపిల్ల పుడితే ఆనందపడాలి తప్ప బాధపడొద్దని, ఆడపిల్ల ఇంటికి మహాలక్ష్మి అని, ప్రపంచంలో మానవజన్మ ఉండాలంటే ఆడపిల్ల అవసరం అని, ఆడపిల్లను చులకనగా చూడొద్దని, మగ పిల్లలతో సమానంగా చూడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆడపిల్ల యొక్క




ప్రాముఖ్యత, వారి చదువు, సంరక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి, గిర్దవర్ జే మైథిలి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పి రమాదేవి, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, ఎమ్ ఎల్ హెచ్ పి సింధు, ఏఎన్ఎం లలిత, పంచాయతీ కార్యదర్శి బి రాకేష్, అంగన్వాడీ టీచర్లు ఎం హేమలత, కే లక్ష్మి, ఎస్కే ఫాతిమా, ఆశా కార్యకర్తలు వెంకట్ రావమ్మ, జి ఉష , బి నాగమణి, కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం విశేష ప్రతిష్ఠా మహోత్సవం

బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలో గోవిందాపురం ఎల్ గ్రామంలో దేవుడమ్మ గుడి ప్రాంగణం శ్రీ రేణుక ఎల్లమ్మ, పరమేశ్వర, రామపరివారము, లక్ష్మీ తిరుపతమ్మ సమేత గోపయ్య స్వామి, సత్తెమ్మ, మైసమ్మ, గంగమ్మ తల్లి, ధ్వజస్తంభం, నాగేంద్ర స్వామి, పోతురాజు స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవము. మూడవ రోజు శ్రీ రేణుక ఎల్లమ్మ, ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవాలు. వేద పండితుల ఆధ్వర్యంలో పూజకార్యక్రమాలు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో గురువారం రోజు అంగరంగ వైభవంగా ప్రతిష్టాపన మహోత్సవాలు కొనసాగాయి. ఆలయ నిర్మాణ కమిటీ, ధర్మకర్త డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ రోజా రమణి, పర్యవేక్షణలో అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమాలు ఆహ్లాదకరంగా పండగ వాతావరణంలో జరిగినవి. అన్నదాన కార్యక్రమాన్ని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ కడగండ్ల మధుబాబు ప్రారంభించారు, కార్యక్రమంలో ఆలయ కమిటీ ఇసంపల్లి వెంకటేశ్వర్లు, వెంకటరమణ, నిర్మల, గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో





పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆ భగవంతుని కృపకు పాత్రులు అయ్యారు, ఈ కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, తదితరులు ఉన్నారు.

## ఆడపిల్లల పుడితే మహాలక్ష్మీ తలుపు తట్టినట్లే...

**- ఆడపిల్లలు సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది**

**- జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత**

చింతకానీ ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి తలుపు తట్టినట్లేనని అటువంటి మహాలక్ష్మిని ఇంట్లో ఆస్వాదించలని జిల్లా పంచాయతీ అధికారి ఆశలత ఆశాభావం వ్యక్తం చేశారు ఆడపిల్లల సంరక్షణ కోసమే మా ఇంటికి మణిదీపం కార్యక్రమం లో భాగంగా గురువారం మండల పరిధిలోని గాంధీనగర్ గ్రామంలో ఆడపిల్ల పుట్టిన తాళ్లూరు సురేష్ బిందు దంపతుల ఇంటికెళ్లి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలిసి ఆడపిల్ల ప్రాముఖ్యతను వివరించనున్నామన్నారు ఆడపిల్ల పుడితే మహాలక్ష్మి వచ్చినట్లేనని కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లువిరుస్తాయని ఆమె పేర్కొన్నారు. ఆడపిల్లలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై



ఉందన్నారు. ఆడపిల్ల పుడితే అదృష్టంగా భావించాలని భారంగా భావించకూడదని సూచించారు. ప్రభుత్వం ఆడపిల్లలు, మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలియజేశారు. మహిళలు గౌరవించబడినప్పుడే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. నేటి సమాజంలో మహిళా శక్తి ఉన్నతమైనదని ఎల్లప్పుడూ మహిళలు గౌరవించబడాలని అది అభివృద్ధికి నిదర్శనం అని తెలియజేశారు. ఆడపిల్ల పుడితే తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మహిళా శక్తి అభివృద్ధికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సిడిపిఓ శివకుమారి సూపర్వైజర్ పద్మావత, ఎంపీఓ పర్వీన్ కైసర్, పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, మాజీ ఎంపీటీసీ ఓర్స్ వీరభద్రం, కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సీతారామయ్య, ఏఎన్ఎం సంధ్య, అంగన్వాడి టీచర్లు పుల్లమ్మ, షాకిర, అనిత ,ఆశా వర్కర్లు ఫాతిమా, ఈశ్వరి పాల్గొన్నారు.




## వరి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**- రైతులకు తగుసూచనలు చేసిన వైనం**

చింతకాని ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



మండలంలో రాఘవాపురం ,కోదుమూరు గ్రామాలలో ప్రభుత్వం అందించిన వినీలీలీ ద్వారా పంపిణీ చేసిన లీగిగీ 10/10 వరి పొలాలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర పరిశీలించారు ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ యాజమాన్య పద్ధతులు అనుసరించవలసిన మెళుకువలను రైతులకు వివరించడం జరిగిందన్నారు ఎన్ఎస్పి పరిధిలోని వరి ఆయా కట్టు సాగు వివరాలు ఇంకా ఎన్ని తడులు అవసరం అవుతాయో రైతులని అడగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస వ్యవసాయ విస్తరణ అధికారి అయోష ఫాతిమా , ఆయా రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయాలి

**- తాసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా**

మధిర ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూసిపిఎం పార్టీ మధిర పట్టణ మండల కమిటీల ఆధ్వర్యంలో మధిర తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. పట్టణ కార్యదర్శి పడకంటి మురళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకై సిపిఎం పార్టీ పోరాడుతుందని అన్నారు. రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ కాక పెట్టుబడికి సకాలంలో సహాయం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వ్యవసాయ కూలీలు పేద మహిళలకు రూ.2500లు ఇవ్వాలని, అర్హులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్త పెన్షన్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు శీలం నరసింహారావు పార్టీ మండల పట్టణ కార్యదర్శులు మందా సైదులు పడకంటి మురళి పాపినేని రామ నరసయ్య మందడపు ఉపేంద్ర ఓట్ల శంకర్రావు వడ్రానపు మధు గౌరరాజు ధనలక్ష్మి, చేయగొండి వెంకాయమ్మ పుచ్చకాయల కిషోర్ సాగి వెంకట రామ నాయుడు శ్రీరాములు దొంతి వీరాచారి అంకె శివయ్య కాలసాని కృష్ణ పార్టీ పట్టణ మండల నాయకులు పాల్గొన్నారు.

# మా భూములను కాపాడండి సార్..

**మంత్రి పొంగులేటికి జీళ్లచెరువు రైతుల వినతి**
**-70ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్న దళితుల భూములను సర్వే చేస్తున్న అధికారులు**
**-తమ బతుకుదెరువు లాక్కుంటే మరణమే అన్న రైతులు**
**-రైతుల పక్షాన మంత్రితో మాట్లాడిన పెండ్ర అంజయ్య**
**-సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి**
**-రైతులకు అన్యాయం చేయొద్దంటూ ఆర్డీవో,తహాసీల్దార్ కు ఆదేశం**





**కూసుమంచి, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త) :**

గత డెబ్బై సంవత్సరాలుగా తమ తాతల తండ్రుల కాలం నుంచి సాగుచేసుకుని జీవనం వెల్ల దీసుకుంటున్న జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద దళిత, బీసీ రైతులు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి చేశారు. తమ భూములలో రెవెన్యూ అధికారులు అకస్మాత్తుగా సర్వే చేయడం తట్టుకోలేని రైతులు గురువారం మంత్రి కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాకు రావడంతో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో సుమారు 40మంది రైతులు మంత్రిని కలిసి గోడు వెళ్ళబోసుకున్నారు. జీళ్లచెరువులోని సర్వే నంబర్ 430లో సుమారు 40మంది రైతులు భూమి సాగు చేసుకుంటుంటే, గురువారం అకస్మాత్తుగా రెవెన్యూ అధికారులు భూమి సర్వే చేయడంతో ఏంటని వారు మంత్రికి వివరించారు. ఈ భూమిని గడిచిన 70ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్నామని, దరణి వల్ల కొంతమందికి పాస్ పుస్తకాలు వచ్చాయి, కొంతమందికి రాలేదని మంత్రికి వివరించారు. మహిళా రైతులు మంత్రి ఎదుట కన్నీరు మున్నీరైయ్యారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించారు. తక్షణమే ఆర్డీవో నర్సింహారావు, తహాసీల్దార్ కరుణశ్రీ ని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచి మండలానికి వందపడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైందని, దానిని నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం అప్పగించాలని సర్వే చేస్తున్నామని వారు చెప్పడంతో రైతులంతా విస్మయానికి గురైయ్యారు. దీంతో పెండ్ర అంజయ్య మాట్లాడుతూ ఈ సర్వే నంబర్లో కుటుంబానికి ఒక ఎకరం, అర్థ ఎకరం భూమి జీవనాధారంగా మలుచుకుని వారంతా జీవితం ఎల్లదీస్తుంటే ప్రభుత్వ అధికారులు సర్వే చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఆ భూముల విషయంలో సర్వే ఆపకపోతే ఆత్మహత్యే చరణ్యమని రైతులు మంత్రికి వివరించారు. ఇదే గనుక జరిగితే మరణమే శరణ్యమని మంత్రి పొంగులేటికి సమస్య విన్నవించారు. వినతి పరిశీలించిన మంత్రి వెంటనే ఆర్డీవో, తహాసీల్దార్ కరుణ శ్రీని సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూసి రైతులకు అన్యాయం జరగవద్దని సూచించారు. రైతులంతా దళితులని వారికి గతంలో ప్రభుత్వాలు అందజేసిన భూమి ఇప్పుడు తీసుకుంటే ఎలా అని మంత్రి అధికారులను హెచ్చరించారు సమస్య లేకుండా పరిష్కరించాలని, అవసరం అయితే వేరే అవకాశం ఉంటే చూడాలని వారిని ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, బాలబోయిన శ్రీను, రైతులు మడిపల్లి ప్రసాద్, చింతలపాటి రామకృష్ణ, గోపి హరినాథ్, గోపి మల్లేష్, బాలబోయిన , గుమ్మడెల్లి వెంకన్న, నాగలక్ష్మి, దళిత రైతులు సుమారు 50మంది పాల్గొన్నారు.

# ఫలించిన సుజాత కృషి

**-కానిస్టేబుల్ నుంచి గ్రూప్ I ఆఫీసర్**

**సత్తుపల్లి ఏప్రిల్ 2 ప్రభాతవార్త :**



చదువులో చురుకైన పాత్ర పోషిస్తూ మంచి మార్కులు సాధిస్తూ కాలేజీలోని ఫస్ట్ ర్యాంకు సాధించుకుంటూ వస్తున్న సుజాత ఎట్టకేలకు తన కష్టానికి తగిన ఫలితం గ్రూప్ 1 సాధించటంతో లభించింది. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన అంజయ్య శిరోమణి దంపతుల కుమార్తె మంచాల సుజాత ప్రస్తుతం దమ్ పేట పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఆమె పట్టుదల కృషి తో చదివి గ్రూపు వన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఆదర్శంగా నిలిచింది. నవభారత్ డిగ్రీ కళాశాలలో 201215 విద్యా సంవత్సరం లో డిగ్రీ ( బి జెడ్ సి ) పూర్తి చేసి గ్రూప్ 1 ఆఫీసర్ గా సెలక్ట్ అయిన మంచాల. సుజాతను నవభారత్ డిగ్రీ కళాశాల యాజమాన్యం బుధవారం అభినంధించింది. కల్లూరు మండలం పేరువంచ కి చెందిన అంజయ్య శిరోమణి దంపతుల కుమార్తె అయిన సుజాత కళాశాలలో లెక్చరర్స్ యొక్క ప్రోత్సహంతో కస్టపడి చదివి డిగ్రీ లో సత్తుపల్లి పట్టణ ర్యాంక్ సాధించిందని, ఆనాడు కళాశాల యాజమాన్యం విద్యలో ఆమె యొక్క చురుకుదనాన్ని మరియు కష్టాన్ని గుర్తించి మెరిట్ స్కాలర్ షిప్ తో ప్రోత్సహించిందని పేర్కొన్నారు. ఎన్నో గొప్ప గొప్ప విజయాలు సాధించిన నవభారత్ పూర్వ విద్యార్థుల మణిహారంలో తాను ఒక మణిపూసగా మారి నవభారత్ బ్రాండ్ ను మరింత పెంచిందని దీన్ని స్ఫూర్తిగా తీస్కొని నేటి విద్యార్థిలోకం అత్యున్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. డిగ్రీ విద్య తదనంతరం కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయి తన కృషిని కొనసాగిస్తూ గ్రూప్ 1 ఆఫీసర్ గా సెలెక్ట్ అయినందుకు మంచాల. సుజాతను నవభారత్ డిగ్రీ కళాశాల చైర్మన్ గాదె. నరసింహారెడ్డి,కరెస్పాండంట్ జీవిలింగారెడ్డి, ప్రిన్సిపాల్ ఎల్ ఎస్ రెడ్డి, యాజమాన్యం, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ మరియు విద్యార్థులు అభినందించారు.

# వ్యవసాయ భూమి లో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది...

**- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**కొత్తగూడెం, ఏప్రిల్ 3 – ప్రభాతవార్త:**

వ్యవసాయ భూములలో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధి హామీ పనులు, జల్ సంచెయ్ జెన్ భాగీదారి, నర్సరీలలో మొక్కల పెంపకం, త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, అంగన్వాడీలలో విద్యుదీకరణ తదితర అంశాలపై గురువారం ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50 వేల ఫామ్ పాండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. బోర్ ఉన్న ప్రతి వ్యవసాయ భూమిలో కచ్చితంగా ఫాం పాండ్ ఉండాలన్నారు. ఫాం పాండు నిర్మాణం ద్వారా చేపల పెంపకం, అజోల్ల పెంపకం వంటి వాటిని సాగు చేయడం ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. మన జిల్లాలో చేపడుతున్న ఫాం పాండ్ త్రవ్వకాలు, మునగ సాగు వంటి వాటిని ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం పనులు వద్ద త్రాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు ఏర్పాటు చేయాలన్నారు. జల్ సంచెయ్ , జెన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు మరియు ప్రభుత్వ స్థలాలో ఎన్ని ఇంకుడు గుంతలు త్రవ్వడానికి అవకాశం ఉందో సోమవారం లోగా నివేదికలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడతారు వారిని ఆగస్టు 15 న 5 గురికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుంది అని తెలిపారు. మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.జనవరి 26న మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులను త్వరిత చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మిగిలిన గ్రామాలలో కూడా లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పర్యటించి జాబితా తయారు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ఉపయోగించుకొని సంపద పెరిగే విధంగా పరిశ్రమలు స్థాపించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయాల్లో రాజీవ్ యువ వికాసం హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేయాలని, దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని, పథకం కోసం దరఖాస్తు కు వచ్చిన వారి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించి దరఖాస్తులను పూర్తి చేయడానికి ఒక అధికారిని అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడి శంకర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమోళి, మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్ ,ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకుంటున్న అడవి బిడ్డల ఆచారాలు

**-సజీవ సంస్కృతికి కేరాఫ్ ట్రైబల్ మ్యూజియం**
**-భావితరాలకు విలువైన సమాచార వేదిక**
**-ఐటీడీఏ పీవో రాహుల్ దూరదృష్టి**
**-త్వరలో ప్రారంభానికి సిద్ధం**


**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఆలోచన ప్రతి విషయంలో భిన్నమైనవిగా ఉంటుంది. ప్రతి పనిలో నూతన తరహా కోరుకుంటారు. ఏదైనా చక్కని ఆలోచన వచ్చిందంటే దాన్ని అమలు చేసే వరకు నిద్రపోరు. ఐటీడీఏ పరిధిలోని వివిధ డిపార్ట్మెంట్లో ఇప్పటికే నూతన సంస్కరణలు తీసుకొచ్చి సఫలీకృతులైన ఐఏఎస్ రాహుల్ మరో నూతన వరవడికి శ్రీకారం చుట్టారు. అదే భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియం.

గతంలో కొన్ని కొన్ని సౌకర్యాలతో పరిమితమైన ఈ మ్యూజియం ప్రస్తుతం అన్ని హంగులతో సిద్ధమైంది. చూపర్లను ఆకట్టుకునే విధంగా మారింది. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచారాలు, జీవన విధానం కళ్ళకు కట్టినట్లు ఉట్టిపడేలా ఈ ట్రైబల్ మ్యూజియం కేరాఫ్ గా మారింది.



-సజీవ సంస్కృతి కేరాఫ్ ట్రైబల్ మ్యూజియం



భద్రాచలం ఐటిడిఏ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ట్రైబల్ మ్యూజియం సజీవ సంస్కృతికి నిలయంగా మారింది. గిరిజనుల ఆనాటి ఆచార సాంప్రదాయాలు, జీవన విధానం, పండుగలు, ఉపయోగించిన పనిముట్లు అన్ని సేకరించి ట్రైబల్ మ్యూజియంలో భద్రపరిచారు. తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయాలను కళ్ళకు కట్టినట్లు ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులు చూపిస్తున్నాయి. ఇవి చూపర్లను ఎంతగానో ఆకట్టకుంటున్నాయి.





గిరిజనుల ఇల్లు, వాకిళ్లు, ఎడ్లబండ్లు, వేటకు ఉపయోగించిన వస్తువులు... ఇలా రకరకాలు ఆనాడు గిరిజనులు ఉపయోగించిన వస్తుశాలను ప్రదర్శనగా ఉంచటంతో ఇవి వీక్షకులను ఆలోచింప చేస్తున్నవి. గిరిజనుల వేషధారణ, అలవాట్లు, కట్టుబాట్లు తరతరాల చిత్రకళ కూడా శోభయామానంగా ఉన్నాయి.ఈ ట్రైబల్ మ్యూజియమును ఐటిడిఏ పిఓ రాహుల్ ఆధునికరించి ప్రస్తుతం అన్ని హంగులతో తీర్చిదిద్దారు. లైఫ్ స్టైల్ రూమ్, ఆర్నమెంట్ రూమ్, ఫెస్టివల్ రూమ్, హంటింగ్ రూమ్, ఇలా ప్రత్యేక రూముల్లో గిరిజనులు వాడిన పరికరాలను ఏర్పాటు చేశారు. ట్రైబల్ మ్యూజియం కు వచ్చే యాత్రికుల కోసం మరిన్ని అద్భుతమైన ఏర్పాట్లు చేశారు. గిరిజనులు ఉపయోగిస్తున్నటువంటి మట్టి ఇల్లు, ట్రెడిషనల్ హౌస్ లు



ఏర్పాటు చేసి వాటిని అందంగా తీర్చిదిద్దారు. చిన్నపిల్లల కోసం ప్రత్యేకమైన బోటింగు ఏర్పాటు చేశారు. బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, బ్యాడ్మింటన్, ఆచరి ఇలా రకరకాల ఆటలు ఆడుకునేందుకు మైదానాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనుల రుచికరమైన, బలవర్ధకమైన ఆహారాన్ని ఈ ట్రైబల్ మ్యూజియంలో సిద్ధంగా యాత్రికుల కోసం ఉంచుతున్నారు. ఈ తరహా ఫాస్ట్ ఫుడ్ యాత్రకులకు ఎంతగానో సౌకర్యంగా ఉండనుంది. ప్రత్యేక విదలంకరణతో, అడుగడుగు ఆచార వ్యవహారాలు ఉట్టిపడేలా గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ ఆధునిక హంగులతో ట్రైబల్ మ్యూజియాన్ని సిద్ధపరిచారు. భద్రాచలం ప్రాంతానికి వచ్చే యాత్రికులతో పాటు, భక్తులు కూడా ఈ ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించేలా ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి రోజున ఈ ట్రైబల్ మ్యూజియం ప్రారంభించనున్నారు.



ఐటిడిఏ పీవో రాహుల్

# వైద్యం మాటున వసూళ్ల దందా...!!

## ప్రైవేట్ ఆస్పత్రుల మాయజాలం

### వ్యాపారంగా మలుచుకుంటున్న కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు

### కంటికైనా కనికరం కనిపించడం లేదు

ఖమ్మం ప్రభాతవార్త:

కొందరు ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహకులు ప్రజారోగ్యాన్ని కూని చేస్తున్నారు. సంపాదనే పరమావధిగా భావించి అందిన కాడికి దోచుకుంటున్నారు. కనీసం కనీకరం లేకుండా ఆస్పత్రులకు వచ్చే బాధితుల నుంచి భారీగా డబ్బు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఖమ్మం జిల్లాలో కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల పనితీరు వైద్య ఆరోగ్యశాఖను ప్రజామానవాళిని వక్కదారి పట్టించే విధంగా ఉన్నాయి. కొన్ని బహుళ అంతస్తులను అద్దెలకు తీసుకొని కొందరు డాక్టర్లను ఏర్పాటు చేసుకొని డాక్టర్లకు కేసుల టార్గెట్‌లను విధించి స్కానింగ్‌లు, ఎమ్‌ఆర్‌ఐ, సిటీ స్కాన్ అవసరం లేకపోయినా పలు రకాలైన రక్త పరీక్షలు నిర్వహిస్తూ పర్సంటేజీల రూపంలో దయాగ్నస్టిక్ సెంటర్ల నుంచి పర్సంటేజీల రూపేనా అక్రమ వసూళ్లకు తరలిస్తున్నారు. చిన్నపాటి జ్వరం వచ్చిన కూడా ఐసి వార్డులో వారం పదిరోజులు ఆస్పత్రుల్లో ఉంచుకొని రోగికి పెద్ద రోగమే వచ్చిందంటూ వారి బంధువులను భయభ్రాంతులకు గురిచేస్తూ బెడ్లను నింపేస్తున్నారు.బిపి ఎక్కువైనా షుగర్ ఎక్కువైనా కాళ్ల నొప్పిన నడుము నొప్పిన చిన్నపాటి అలసట ఉన్న కూడా అనవసరమైన పరీక్షలు నిర్వహించి సొమ్ము చేసుకుంటున్నారు. కొన్ని మందులు వ్రాసి ఇంటికి పంపించే రోగిని కూడా ఆస్పత్రుల ఉంటేనే రోగం నయం అవుతుందంటూ వారు నెలసరి కట్టాల్సిన బిల్డింగ్ అద్దెలు, కరెంట్ బిల్లులు, సిబ్బంది జీతాలు, ఆస్పత్రుల నిర్వహణ అన్ని కూడా ఈ అక్రమ వసూళ్ల నుంచే వారి వైబోగం కొనసాగిస్తున్నారు. లక్షలకు లక్షలు పోగేసుకుంటూ పంపకాలు చేపడుతున్నారు.

**ఆర్ఎంపిల పైనే ఆధారం**

కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల మేనేజ్‌మెంట్ నిర్వహకులు ఆర్ఎంపి వైద్యులపై ఆధారపడి ఆస్పత్రులను నడుపుతున్నారు. గ్రామాలలో అమాయకులైనా పేద మధ్యతరగతి ప్రజలను తండాలలో గిరిజనులను లక్ష్యంగా ఎంచుకొని ఏ చిన్నపాటి అనారోగ్యానికి గురైనా కడుపులో నొప్పి లేసినా, తలనొప్పి వచ్చినా, జ్వరం వచ్చిన వెంటనే ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లితేనే నమ్ముబలికి వారికి ఆర్ఎంపిలకు నచ్చిన ఆస్పత్రులకు తీసుకువెళ్లి పర్సంటేజీల కోసం బాధితులను బలిపశువులు చేస్తున్నారు. గ్రామంలో తెలిసిన వ్యక్తి వైద్యంపై అవగాహన ఉన్న వ్యక్తిగా భావించి ఆర్ఎంపిలను నమ్ముకుంటే జేబులు ఖాళీ చేసి పంపిస్తున్నారు. అందిన కాడికి బిల్లులు అదనంగా వేసి చివరకు ఏ రోగం లేదని మరో పదిహేను రోజుల్లో తిరిగి ఆస్పత్రులకు రావాలని వారానికి సరిపడ మందులు వ్రాయాల్సి ఉండగా మూడు నెలలకు పదిరకాల మందులు వ్రాసి మెడికల్ షాపుల గల్లా నింపుతున్నారు. ఇటు మెడికల్ షాపుల్లో నుంచి అటు దయాగ్నస్టిక్ సెంటర్ల నుంచి వసూళ్ల రూపంలో డబ్బులు దండుకోవడమే కాకుండా ఆస్పత్రుల్లో బెడ్ల రూపేనా వారం పదిరోజులు ఆస్పత్రుల్లో ఉంచి రోగి బందువులు అప్పుల పాలు అయ్యే వరకు కూడా వదిలిపెట్టడం లేదు.

**- కనీకరం లేని వైద్యులు -**

డాక్టర్లు దేవుడితో సమానంగా భావిస్తారు. ఆస్పత్రులు అంటే భయపడే పరిస్థితికి తీసుకువచ్చారు. కుటుంబంలో ఎవరికైనా ఆరోగ్యం బాగా లేదని సమాచారం వచ్చిందంటే చాలు కుటుంబం మొత్తం వణికిపోయే పరిస్థితి ఏర్పడింది. జేబులో చిల్లి గవ్వ లేని పరిస్థితుల్లో ఆస్పత్రులకు వెళితే ఎంత డబ్బు ఖర్చు అవుతుందోననే ఆందోళన వచ్చిన రోగం కంటే అధికంగా ఉంటుంది.ఆస్పత్రులకు వెళ్లిన బాధితుడు తిరిగి ఇంటికి వచ్చే వరకు గుండెను అరచేతిలో పెట్టుకోవాల్సిన దయనీయ స్థితి ఏర్పడింది. ఓపి నుంచి మొదలుకొని అడుగడుగునా ఎన్ని డబ్బులు ఖర్చు అవుతాయే కూడా అంతుచిక్కని దయనీయ స్థితి ఏర్పడుతుంది. కొందరు వైద్యులు అందిన కాడికి వైద్య పరీక్షలు నిర్వహించి వసూళ్లకు పాల్పడుతున్నారే తప్ప వారి ఆర్థిక పరిస్థితిని రోగికి వచ్చిన రోగాన్ని వారు చేసిన వైద్య సేవలను ఆదమరిచి వేసిన బిల్లులు కట్టాల్సిందేనంటూ ఆస్పత్రి సిబ్బంది చేత బెదిరింపులకు పాల్పడుతున్నారు.ఆస్పత్రికి వచ్చే సమయంలో మంచిగా మర్యాదగా మాట్లాడిన సిబ్బంది తిరిగి ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేసే సమయంలో గొడవలకు దిగుతున్నారు. వేసిన బిల్లులో నామమాత్రంగా తగ్గించాల్సి వస్తుందని ముందుగానే తెలిసి వాటిని మినహాయిస్తూనే లెక్కల్లో ఒకటికి పదిరేట్లు బిల్లులు వేసి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తగ్గించమని వేడుకుంటే కనీసం కనీకరం లేకుండా వారి ఆర్థిక పరిస్థితులను పట్టించుకోకుండా బెదిరింపులకు దిగుతున్నారు. డాక్టర్‌ను దేవుడితో పోల్చుకుంటే ఆర్ఎంపి రూపంలో వచ్చిన పెషంట్లకు అవస్థలు తప్పడం లేదు.

**- నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యలేవి -**

ఖమ్మం కేంద్రంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్దంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు కొనసాగుతున్నాయి. 2025 ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఆస్పత్రుల రెన్యువల్స్ తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అటువంటివి పాటించడం లేదు. ఆస్పత్రులకు తీసుకున్న బెడ్ల పర్మిషన్లు ఎన్ని ఆయా ప్రైవేట్ ఆస్పత్రుల్లో వేసిన బెడ్లు ఎన్ని అనే సంఖ్య తేల్చేదేవరు. లిఫ్టుల పనితీరు అగమ్య గోచరంగా తయారైంది. ఏరోజు ఏ లిఫ్ట్ నుంచి జారిపడి ఎవరి ప్రాణాలు పోతాయో కూడా అంతుచిక్కని పరిస్థితులు తలెత్తుతున్నాయి. వరుస ఘటనల నేపద్యంలో కనీసం మిగతా ఆస్పత్రులు కూడా మేల్కొనడం లేదు. పార్కింగ్ స్థలం లేదు. ఫైర్ సెఫ్టి లేదు. ఆస్పత్రుల్లో ఎలక్ట్రికల్ వైర్లు విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ ఉన్నాయి. ల్యాబ్‌ల పనీతీరు అస్తవ్యస్తంగా తయారైంది.తమ ల్యాబ్‌లోనే పరీక్షలు నిర్వహిస్తున్నామని భారీగా బిల్లులు వేసి ఆయా శాంపిల్స్‌ను దయాగ్నస్టిక్ సెంటర్లకు పంపించి తక్కువ రేటుకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆస్పత్రి బిల్డింగ్‌ల సెఫ్టి అంతంత మాత్రంగానే ఉన్న నేపద్యంలో సంబంధిత అధికారులు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఇతర శాఖల అధికారులు నెలవారి వసూళ్లపై ఉన్న దృష్టి ప్రజా ఆరోగ్యంపై లేకపోవడం గమనార్హం. ఎక్కడ చూసినా ఏ విభాగంలో చూసిన అడ్డగోలు వసూళ్లే పరమావధిగా పనిచేస్తున్నాయి.జాలి దయ లేని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు వైద్యం పేరుతో వ్యాపారం చేస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించే వైద్యం మాటున వ్యాపారం చేసే ఆస్పత్రులను గుర్తించి ఆయా ఆస్పత్రులపై చర్యలు తీసుకుంటూ సీజ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# ఖమ్మం సిటీ



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లూరల్, ఖమ్మం రూరల్



# రైతులు నేరుగా కూరగాయలు అమ్ముకునేలా చర్యలు

### రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు

### మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం

### రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ప్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు.మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుట్టుపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్మికులకు పాము కాటు

### ఆస్పత్రిలో పరామర్శించిన కలెక్టర్

ఖమ్మం ఏప్రిల్ 3, ప్రభాతవార్త



కలెక్టర్ కార్యాలయంలో గార్డెన్ కార్మికురాలు పాము కాటుకు గురై ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అదిలక్ష్మి ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. నూతన కలెక్టరేట్లో గార్డెన్ కార్మికురాలుగా పనిచేస్తున్న ఆది లక్ష్మి ని పాము కాటు వేయడంతో ఆమెను వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. ఆమె అక్కడ చికిత్స పొందుతుండగా జిల్లా కలెక్టర్ స్పందించి ఆస్పత్రికి వెళ్లి ఆమె ఆరోగ్య పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించి డాక్టర్లకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఆరోగ్య పరిస్థితి మెరుగు పడే వరకు వైద్యులు తగిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

## ఉత్తమ దైవజనుడు సేవ అవార్డు అందుకున్న డాక్టర్ ఎన్.బాలస్వామి

ఖమ్మం కల్చరల్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త



ఖమ్మం పట్టణానికి చెందిన సుజనాయ్ మినిస్ట్రీస్ ఫౌండర్ , నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ బాలస్వామి నేలాల మణుగూరులో సీయోను బైబిల్ కళాశాల 30వ వార్షికోత్సవంలో ఉత్తమ దైవజనుడు సేవ అవార్డు ను హౌస్ ఆఫ్ హోప్ మినిస్ట్రీస్ ఫౌండర్ బిషప్ జె స్టీవెన్ చేతుల మీదుగా గురువారం అందుకున్నారు . ముందు ముందు దైవజనులకు మరెన్నో ఉత్తమ సేవలు అందించాలని బిషప్ స్టీవెన్ ఆకాంక్షి ం చారు . ఈ సందర్భంగా ఉత్తమ సేవ అవార్డు గ్రహీత సుజ న్రాయ్ మినిస్ట్రీస్ ఫౌండర్ డాక్టర్ బాలస్వామి నేలాల ను ఖమ్మం జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు మంద తిమోతి , గౌరవ అధ్యక్షులు వేమన సత్యం , ప్రధాన కార్యదర్శి రాంబాబు , ఖమ్మం జిల్లా మహాసేన అధ్యక్షుడు మంద సంజీవరావు , మహాసేన ఖమ్మం పట్టణ అధ్యక్షులు నందిపేట అభిషేక్ లు అభినందనలు తెలియజేశారు . ఈ సందర్భంగా అవార్డు గ్రహీత మాట్లా డుతూ భవిష్యత్తులో ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపా రు . ఉత్తమ సేవా అవార్డు కు నన్ను ఎంపిక చేసుకున్నందుకు బిషప్ స్టీవెన్ కు అలాగే సహకరించినమంద

# త్రాగునీటి సమస్యకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

## - అధికారులు సమన్వయంతో పని చేయాలి

## - ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 03:**

వేసవిలో మండల పరిధిలో అన్ని గ్రామాలలో స్థానిక ప్రజలకు త్రాగునిటి సమస్య తలెత్తకుండా అధికారులు నిరాటాంకంగా మంచినీటి సరఫరా చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు అన్నారు. వేసవికాలంలో మండల వ్యాప్తంగా ప్రజలకు తాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు తీసుకునే కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు,స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం ప్రత్యేక సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా ఇప్పట్నుంచే అవసరం అయ్యే ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.వేసవిలో గ్రామాల్లో తాగునీటి సరఫరా సమస్యల గురించి 23 గ్రామ పంచాయతీల కార్యదర్శుల నుంచి వివరాలను విడివిడిగా తీసుకొన్నారు. సుమారు నాలుగు గంటల జరిగిన సమావేశంలో మంచినిటీ ఏద్దడి నివారణకు అధికారులు తీసుకోవాల్సి న ముందస్తు చర్యల గురించి చర్చించడం జరిగింది. రాబోయే రోజులలో భూగర్భ జలాలు మరింత అడుగంటే అవకాశం ఉన్నందువలన నీటి సమస్య ఉత్పన్నమయ్యే గ్రామాలను ముందుగా గుర్తించి బోర్లను లోతు తవ్వడం,కొత్తబోర్లు అవసరమయ్యే ప్రాంతాలను గుర్తించాలని. చేతిపంపులను మరమ్మత్తులు చేయించి వినియోగించుకోవాలని,పంచాయతీ ట్యాంకర్ లతో నీటి సరఫరా చేయాలని,మంచినిటీ సరఫర చేసే క్రమంలో తీసుకోవాల్సి న చర్యలను పంచాయతీ కార్యదర్శులు నాలుగు రోజులలో పూర్తిచేయాలన్నారు. ముందస్తుగా అన్ని గ్రామాల్లో వాటర్ ట్యాంకులు శుభ్రం చేయాలన్నారు.మంచినిటీ సరఫరా చేసే క్రమంలో అయ్యే నిధులు సైతం ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని అయన తెలిపారు.ఈ నేపథ్యంలో మంచినిటీ సరఫరా పనులు త్వరగా ప్రారంభించడానికి సన్నాహాలు చేయాలని అధికారులకు సూచించారు.మండ లఅధికారులు క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరా పరిస్థితి గురించి పంచాయతీ కార్యదర్శులను, అధికారులను,ప్రత్యేక అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.



ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనదని,ఈ అంశంను దృష్టిలో పెట్టుకుని తాగునీటి సరఫరా తీరును ప్రతి రోజూ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా చూడాల్సి న బాధ్యత అధికారులపైన ఉందని తెలిపారు.ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తెలిపారు.23 గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న స్థానిక వనరులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, నీటి ఎద్దడి కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదన్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో టోల్ ఫ్రీ,కాల్ సెంటర్ నెంబర్లు, అధికారుల నెంబర్లు ప్రతి ఒక్కరికీ తెలిసేలా ఏర్పాటు చేయాలని సూచించారు. పనులలో ఎటువంటి అశ్రద్ధ వహించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి అధికారి చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నామని వారం రోజుల్లో మరో రివ్యూ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం పనికి ఆహార పథకంలో భాగంగా మండల పరిధిలోని మల్లారం గ్రామపంచాయతీలో 88 కుటుంబాలు వంద రోజులు పూర్తి చేసుకోవడంలో కృషిచేసిన స్థానిక పంచాయతీ కార్యదర్శి తరుణ్ ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏ డి ఏ తాతారావు, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపిడివో సునీల్, ఎంపిఓ వెంకటేశ్వరరావు,ఏపీవో విరభద్రస్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బ్రహ్మ దేవ్,గ్రిడ్ఏఈ మహేందర్ రెడ్డి, విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డి, గ్రామ పంచాయతీల కార్యదర్శులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం

## - ఎమ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**కరకగూడెం,ప్రభాతవార్త:**

మండల పర్యటనలో భాగంగా చోప్పాలా , తుమ్మలగూడె, అనంతరం, పద్మాపురం పంచాయితీల పరిధిలోని గ్రామాలలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన,పలు సిసి రోడ్లు, రూ.20 లక్షల గొల్లగూడెం నూతన పంచాయతీ భవనం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగ తక్షణమే స్పందించి తగు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయించి ప్రజల కష్టాలను తీరుస్తున్న ఎమ్మెల్యే పాయం కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సే న్, నియోజవర్గ మహిళా నాయకురాలు పోలెబోయిన శ్రీవాణి,మండల నాయకులు ఎర్ర సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకులు కునుసోత్ సాగర్, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పనిలో రక్షణ ప్రధానం

## - అందరూ ఇదేస్ఫూర్తితో పనిచేయాలి

## - ప్రత్యేక అభినందనలు

## -మణుగూరు ఏరియా పీకేఓసీ ఉద్యోగల అభినందన సభలో జీఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 03 :**



పనిలో రక్షణ ప్రధాన ధ్యేయమని, రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యమని సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన గురువారం పీకేఓసీ-2లో నిర్వహించిన అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. మణుగూరు ఏరియాలో పీకేఓసీ సరికొత్త రికార్డును సృష్టించిందన్నారు. వరుసగా నాల్గుఏండ్ల నుంచి బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డును అందుకుంటున్న



పీకేఓసీ మైన్ ఈ ఏడిది కూడా అవార్డును అందుకోనుందని, తన రికార్డును తానే బ్రేక్ చేసుకుందన్నారు. ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీతతో పాటు యాంత్రిక సామార్థ్యం వినియోగంలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఇదేస్ఫూర్తితో అధికారులు, కార్మికులు పనిచేయాలన్నారు. ప్రత్యేకంగా అధికారులకు, కార్మికులకు, కార్మికసంఘాల నాయకులకు అభినందనలు తెలిపారు. తొలుత ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు, స్వీట్ ప్యాకెట్లు అందజేశారు. అందరితో కలిసి అభినందన సభలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆనందంతో నృత్యం చేసి ఉద్యోగుల్లో మరింత ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఏరియా అధికారులు డి. శ్యామ్‌సుందర్,డి.వెంకటేశ్వర్లు, ఆర్. శ్రీనివాస్, కె. వెంకట్రావు, సురేష్‌కుమార్, వీరభద్రుడు, అనురాధ, వెంకటరామారావు, సీఎంవోఏఐ ఏరియా అధ్యక్షులు కృష్ణమూర్తి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి. కృష్ణంరాజు,కుమారస్వామి, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దిపల్లిలో హెల్త్ క్యాంప్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 03 :**



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వలస ఆదివాసీ గ్రామం పెద్దిపల్లిలో హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌ఎడ్యుకేటర్ పరంగిని, హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, శైలజ, రోజా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిత్యత్ ప్రశ్నర్థకం

## -కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సింగరేణి సంస్థకు ప్రమాదం

## -సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె. రాజ్‌కుమార్

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 03 :**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో కోల్ బ్లాక్‌లను సింగరేణి సంస్థకు ఇవ్వకుండా నిరాకరించడంతో సింగరేణి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ప్రధాన కార్యదర్శి కె. రాజ్‌కుమార్ అన్నారు. ఆయన బుధవారం రాత్రి మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయం జరిగిన ఈపీ ఆపరేటర్ల జనరల్ బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సింగరేణి సంస్థ మనుగడకు ప్రమాదంగా మారిందని, కార్మికుల హక్కులతో




పాటు సంస్థ మనుగడ కోసం పోరాటం చేసేందకు ఏఐటీయూసీ సిద్ధంగా ఉందన్నారు. కోల్ బ్లాక్‌ల కోసం సింగరేణి సంస్థ టెండర్లు వేయక తప్పదన్నారు. ఈపీ ఆపరేటర్ల గ్రేడ్స్, ఇతర సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యంతో చర్చిస్తామన్నారు.ఈ సమావేశంలో ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఉపాధ్యక్షులు రామనర్సయ్య, పుల్లారావు, గంగాధర్, ఆదెర్ల సురేందర్, ఆవుల నాగరాజు, బి.సురేందర్‌రావు, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కోయగూడెం ఓపెన్ కాస్ట్ టిప్పర్, లారీ ఓనర్స్ యూనియన్ ఆఫీస్ ప్రారంభించిన ఇల్లందు ఎమ్మెల్యే

టేకులపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



టేకులపల్లి మండలం ముక్కలబోడు స్టేజ్ నందు కోయగూడెం ఓపెన్ క్యాస్ట్ టిప్పర్స్ లారీ ఓనర్స్ యూనియన్ ఆఫీస్ ప్రారంభోత్సవానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరై బాణసంచాలతో ర్యాలీ ప్రదర్శనలో పాల్గొని యూనియన్ ఆఫీస్ ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నేలవెల్లి నర్సింహారావు, గౌరవ అధ్యక్షులు కోరం సురేందర్, ఉపాధ్యక్షులు బోడ మంగీలాల్, డి.ఎస్.పి చంద్ర భాను, పోగుల సురేష్ ,యూనియన్ మెంబెర్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులుఈదిగణేష్, చిట్టిబాబు, పోషాలు,రెడ్యానాయక్, బానోత్ రవి, లక్ష్మయ్య, ముచ్చా సుధాకర్ ధర్మయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు రోజుకు 600 వేతనం ఇవ్వాలి

**- జాబ్ కార్డు కలిగిన ప్రతికూలికి కూలి బీమా వర్తింప చేయాలి**



జూలూరుపాడు, ఏప్రిల్ 3 - ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు రోజు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని ప్రతికూలికి కూలి బీమా వర్తింపచేయాలనిఅ ఖిలభారత ఐక్య రైతు సంఘం, అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లానాయకులు బానోతు ధర్మ డిమాండ్ చేశారు. గురువారం జూలూరుపాడుమండల ఎంపీడీవో కరుణాకర్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అంద చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, టెంట్లు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి సదుపాయం కల్పించాలని , మజ్జిగ ప్యాకెట్లు అందించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో అనారోగ్యానికి గురైన కూలీలకు ప్రభుత్వమే వైద్య సౌకర్యం ఉచితంగా కల్పించాలని ఆయన కోరారు. పని పరికరాలైన గడ్డపారలు పారలు తట్టలు నీడకు టెంట్లు తక్షణమే ఉపాధి కూలీలకు అందజేయాలని కోరారు. కూలీలకు పేస్లిప్పులను అందజేయాలని అదేవిధంగా వారానికి ఒకసారి పేమెంటు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కూలీలకు సరిపడా వేతనం అందించేందుకు ప్రభుత్వం ,అధికారులు చర్యలు చేపట్టాలని బానోతు ధర్మ కోరారు. వేసవికాలంలో వేసవి బోనస్ కింద 50 అదనంగా కూలికి కలిపి చెల్లించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు పారుపల్లి బాబురావు రాయల సిద్ధమండల నాయకులు పైడా వెంకటేశ్వర్లు కల్లి శేఖర్ లింగాల రాములు బి. బాబు పి కృష్ణారావు భానుతు జగదీష్ కళ్యాణ్ వి పండుఎన్ బాబు కంగాల రంజిత్ కుమార్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించిన జి.ఎం

ఇల్లందు అర్బన్, ప్రభాతవార్త :



సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని 24 ఏరియా వైసీఓఏ క్లబ్ లో గల ఈత కొలనును గురువారం ఏరియా జీయం వీసం కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్యంగా ఉండడానికి మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా ముఖ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, డీజియం (సివిల్) రవికుమార్, యంవిటిసి మేనేజర్ మహేష్, సియంఓఏ నుంచి బి. నాగేశ్వరావు, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, శిక్షకుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పరిహారం చెల్లించాలని మంత్రికి వినతి

ఇల్లందు, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



ఇల్లందు ఏరియా సింగరేణి జెకె 5 ఓపెన్ కాస్ట్ విస్తరణలో భూములు, ఇండ్లు కోల్పోతున్న వారికి 2013 భూ నిర్వాసిత పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో అఖిలపక్ష నేతలు గురువారం ఖమ్మంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. ఇల్లందు జెకె 5 ఓపెన్ కాస్ట్ విస్తరణలో భాగంగా ఇల్లందు మండలంలోని పూసపల్లి, విజయలక్ష్మీ నగర్, తిలక్ నగర్, 21 ప్రాంతాల్లో నిర్వాసితులుగా మారుతున్నారని తెలిపారు. ప్రజలకు జెకె 5 ఓసి ప్రాజెక్టులో ఇచ్చిన విధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. గతంలో ఇచ్చిన విదంగానే ప్యాకేజీ యధావిధిగా కొనసాగించేలా కృషి చేస్తానని మంత్రి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, విజయలక్ష్మి నగర్ మాజీ సర్పంచ్ పూనెం కవిత, అఖిలపక్ష నాయకులు అబ్దుల్ నబి, వెన్నంపల్లి శ్రీనివాస్, ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్, సదరం మహేష్, దనసరి రాజు, వడ్డేపల్లి సురేష్, సదరం రాజు, సూరజ్ మౌర్య, వట్టం రాజు, బండి సతీష్, ఉబ్బని ఈశ్వర్, హరిసింగ్, పోకల రాధ, కళ్యాణి, ఎట్టి శ్రీలత, పూనెం రాంబాయి, మాదాసు రమేశ్, జమున, అడ్వకేట్ సూర్దపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయంకృషితో ఎదగాలి...

టేకులపల్లి, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



యువత స్వయంకృషితో ఎదగాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గురువారం టేకులపల్లి మండల పరిధిలోని బస్టాండ్ సెంటర్ లో రుద్ర మెకానిక్ షాపును ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... జీవితంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి ఒక్కరు ఏదో ఒక పని చేయాలన్నారు. ఉద్యోగం రాలేదని, ఏ పని చేయలేనంటూ ఖాళీగా కూర్చోకుండా స్వయం శక్తితో ఎదగాలని సూచించారు. రుద్ర మెకానిక్ షాప్ ప్రారంభోత్సవంలో తౌడోజు మణికంఠ, వేణును అభినందించారు. యువత ఆర్థికంగా డెవలప్ కావాలని తెలిపారు. కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు నేలవెల్లి నర్సింహారావు , అధ్యక్షులు కోరం సురేందర్ , ఎస్సై పోగుల సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రావూరి సతీష్, ఈది గణేష్,చిట్టిబాబు,పోషాలు,రెడ్యానాయక్,బానోత్ రవి,లక్ష్మయ్య, సుధాకర్ ధర్మయ్య,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పాస్టర్ పగడాల ప్రవీణ్ హత్యపై న్యాయవిచరణ జరిపించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



పాస్టర్ పగడాల ప్రేమ్ కుమార్ హత్యపై న్యాయ విచారణ జరిపించాలని మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ, పాస్టర్ పగడల ప్రవీణ్ నీ అతి కిరాతకంగా హత్య చేసి, కప్పిపుచ్చుకునేందుకు, మతతత్వ బిజెపి పార్టీ నేతలు తప్పుడు వీడియోలను తయారు చేస్తూ, వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేస్తూ, వారి హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నాన్ని చేయడం దుర్మార్గమేనచర్యని అన్నారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరియు తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవ మతస్తులను మరియు ముస్లిం మతస్తులను, ఇతర మైనార్టీలపై దాడులు చేస్తూ, తీవ్రంగా హింసిస్తూ, వారిని వివిధ రూపాలుగా హత్యలు చేస్తున్న, పరిస్థితి జరుగుతుందని మాల మహానాడు ఇల్లందు పట్టణ కమిటీ అధ్యక్షు కార్యదర్శి లు వేమూరి సాల్మన్ రాజ్, అబ్బూరి సునీల్ కుమార్ విమర్శించారు, భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగంలోని, మత స్వాతంత్ర హక్కుని, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుని హరిస్తున్న బిజెపి పార్టీ నేతలు, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ మత స్వేచ్ఛ హక్కును కాలరాస్తున్నరనీ ముస్లిం మరియు మైనార్టీస్ మతాల మనుషుల్ని చంపుకు తింటున్న బిజెపి నేతలు, ఇల్లందు ప్రాంతంలో కొంతమంది బీజేపీ నేతలు ఇల్లందు ప్రాంత క్రైస్తవ మతస్తులపై ఇతర మైనార్టీలపై వాట్సాప్ గ్రూపులలో తప్పుడు పోస్టు పెడుతూ, వారిని వేధింపుల గురి చేయడం, దుర్మార్గమైన చర్యని అన్నారు. ఈ కార్యక్రమంలో సంద ప్రవీణ్, మలిపెద్ది కమలాకర్, మంద శ్యామ్, వీరభత్తుల నవీన్, రాజేష్, జ్ఞాన సుందర్, గుర్రం బిక్షపతి, వేమురి రాజు, కమటం చంద్రకళ, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పాలిసెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం

ఇల్లందుటౌన్, ఏప్రిల్ 3, ప్రభాతవార్త:



పట్టణంలోని స్టేషన్ బస్తీలో గల ప్రియదర్శిని హైస్కూల్ లో ఏర్పాటు చేసిన శ్రీ గురుదత్త పాలిసెట్, బ్రిడ్జి కోచింగ్ సెంటర్ ను గురువారం సాహితీ కళాశాల డైరెక్టర్ యంసీ. నాగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ గురుదత్త పాలిసెట్, బ్రిడ్జి కోచింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. విద్యార్థులు శ్రద్ధతో పాలిసెట్, బ్రిడ్జి కోచింగ్ తీసుకొని మంచి ర్యాంక్ సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురుదత్త పాలిసెట్, బ్రిడ్జి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు వంగపండ్ల మహేందర్, పి. లక్ష్మణ్, పి. విజయ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం



కరకగూడెం,ప్రభాతవార్త:

మండలంలోని గొల్లగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కరకగూడెం మండలానికి చెందిన 29 మందికి 29,03364, లక్షల విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగ ప్రసాద్,ఎంపీడీవో కుమార్ ,మండల విద్యాశాఖ అధికారి గడ్డం మంజుల , పలు శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నియోజకవర్గ మహిళా నాయకురాలు పోలబోయిన శ్రీవాణి ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

- సంపన్నుడికి సామాన్యుడికి సమాన భోజనం

- సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం



కరకగూడెం,ప్రభాతవార్త:

మండలంలోని గొల్లగూడెం గ్రామంలో రేషన్ షాప్ నందు తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం చేపట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి స్వయంగా లబ్ధిదారులకు బియ్యం అందజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగ ప్రసాద్ ,ఎంపీడీవో కుమార్ ,మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్,నియోజకవర్గం మహిళా నాయకురాలు పోలబోయిన శ్రీవాణి ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎర్ర సురేష్ ,యువజన కాంగ్రెస్ నాయకులు కునుసోత్ సాగర్ ,మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## హెచ్‌సీయూ భూముల వేలంప్రక్రియను వెంటనే వెనక్కు తీసుకోవాలి

- మణుగూరు బీఆర్ఎస్‌యువజన విభాగం ధర్నా

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 03 ః

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం ప్రక్రియను రాష్ట్రప్రభుత్వం వెంటనే వెనుకకు తీసుకోవాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్‌పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో గురువారం మణుగూరు పట్టణంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షులు బోశెట్టి రవిప్రసాద్, గుర్రం సృజన్, పద్దం శ్రీను, హర్ష, చైతన్య, మహేష్, రంజిత్, రమేష్, రాజు, ప్రసాద్, శశి, బాజీ, నాగరాజు, నాగేశ్వరరావు, రామకృష్ణ, సంపత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

దమ్మపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



జీసిసి హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ త్రినాద్‌బాబుకు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు కార్మిక సంఘ నాయకులు మాట్లాడుతూ జీసిసి హమాలీ కార్మికుల పనికి సంబంధించి ఎగుమతి, దిగుమతి రేట్లు తగ్గించకూడదని, పని యదావిధిగా ఉండేటట్లు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్, హమాలీ యూనియన్ నాయకులు భోగ్యం సత్యం, శ్రీను, వీరాజు, ప్రసాద్, మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ విజ్ఞాన వేదికగా పేట కళాశాల

- ఎర్రుపాలెం విద్యార్థినిల క్షేత్ర సందర్శన

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:




అశ్వారావుపేట ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ విజ్ఞాన వేదికగా గుర్తింపుతెచ్చుకుంటుంది. ఈక్రమంలో గురువారంవ వైరాకు చెందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి220, ఎర్రుపాలెం నుండి 1300 మంది విద్యార్థినిలు స్థానిక కళాశాల వద్దకు క్షేత్రసందర్శనకు వచ్చారు. ఇందులో భాగంగా క్రాఫ్ట్ కెఫ్టేరియాలో వివిధ పప్పు దినుసుల గురించి, జొన్న, ప్రొద్దుతిరుగుడు, మొక్కజొన్న, స్వీట్‌కార్న్ సాగు చేస్తున్న వివిధ కూరగాయల పంటల గురించి, కొబ్బరిలోని అంతర్ పంటల గురించి, 25 ప్రముఖ మామిడి రకాలు, మామిడి సాగు, మునగ సాగు మొదలైనవి పరిశీలించి వ్యవసాయ సాంకేతికత నేర్చుకున్నారు. డాక్టర్ దీపక్ రెడ్డి, డాక్టర్ చరిత, డాక్టర్ లక్ష్మణ్, తేజశ్వినిలు ఈ క్షేత్ర సందర్శనలోని పంటల సాగు గురించి విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైరా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి సమత, సిబ్బంది, ఎర్రుపాలెం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:

పూజ్యశ్రీ మాధవన్ జీ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులు పోలిసెట్ 2024లో మంచి ర్యాంకుతో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. డిప్లమా కోర్సు తరువాత ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఈ డిప్లమా అగ్రకల్చర్ కోర్సు ఇంటర్మీడియట్ విద్యతో సమానం కనుక వీరు ఇతర డిగ్రీ కోర్సులకు అర్హులు. కావున ఆసక్తి గల విద్యార్థులు పోలిసెట్ ప్రవేశపరీక్ష ద్వారా వ్యవసాయ పాలిటెక్నిక్‌లో చేరవలసిందిగా కోరారు. ఈనెల 19వ తేదీ వరకూ ప్రవేశపరీక్షకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చునని పరీక్ష తేదీ మే 13న ఉంటుందని పేర్కొన్నారు.




## కళ్ళకు గంతలు కట్టుకొని బిఆర్ఎస్ నిరసన

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



హెచ్‌సియు భూములను పరిరక్షించాలంటూ బిఆర్ఎస్‌యువజన విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గురువారం మండల కేంద్రమైన అశ్వారావుపేట రింగ్‌రోడ్‌సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన ఆందోళనలో నాయకులు మాట్లాడుతూ హెచ్‌సియులో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. హెచ్‌సియు భూముల విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని వెనక్కితీసుకొని అటవీ సంపదను, వన్యప్రాణులను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మోటూరి మోహన్, బిఆర్ఎస్ టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, నారం రాజశేఖర్, సోమాని రమేష్, రఘురామ్, తగరం హరి, సాయి, ఆనంద్, దిలీప్, ప్రదీప్, కిరణ్, గణేష్, సురేష్, శివ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయస్వామి ప్రతిష్ఠ వేడుక

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ వేడుక గురువారం వైభవోపేతంగా జరిగింది. ప్రతిష్ఠ వేడుకల్లో భాగంగా స్వామివారికి భక్తజనసందోహం మధ్య జలదివాసం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య స్వామివారి ప్రతిష్ఠ వేడుకను జరిపారు. స్వామివారిని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన అనేక మంది భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ముష్టిబండ మసీద్ కమిటి అధ్యక్షునిగా ఎస్‌కె సుకూర్

- సన్మానించిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ముష్టిబండ మసీద్ కమిటి అధ్యక్షునిగా ఎస్‌కె సుకూర్ ఎన్నికయ్యారు. గురువారం జరిగిన నూతన కమిటీ ఎన్నికలో ఎస్‌కె సుకూర్ అధ్యక్షునిగా, వైస్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కె షాకీరలు నియామకం కావడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయిన సుకూర్ మండలంలోని గండుగులపల్లిలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. దీంతో ఎమ్మెల్యే జారె సుకూర్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మసీదు గురువు హిమాం తదితరులు పాల్గొన్నారు.

# లాభదాయక మామిడి పంటను రైతులు సాగు చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కామేపల్లి మండలం గోవింద్రాలలో మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:





పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నా రు.గురువారం కామేపల్లి మం డలం గోవింద్రాల గ్రామంలో రాష్ట్ర ఆదర్శ మామిడి రైతు,ఉత్తమ అవార్డు గ్రహీత బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బోరహిత మామిడి పంటలను పరిశీలించారు. మామిడితోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు.గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంత ర్ పంటల సాగు ఏమైనా ఉం దా, మామిడి పంట సంవత్స రానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడికి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు.మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరం గా అందించాల్సి న తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నా రు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివ రాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు లాభదా యక పంటలపై ఆసక్తి చూపాల న్నారు.గ్రామంలో ఉన్న రెవె న్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకా లను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెం టడిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి ఎం వి మధుసూదన్, ఏడీఏ కొంగర వెంకటేశ్వరరావు, తహ సీల్దార్ సిహెచ్ సుధాకర్, ఎం పీడీఓ జి.రవీందర్, ఏఓ బి. తారాదేవి, ఏఈవో లు జి.ఉష, బి.జగదీశ్వర్,ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ బి.సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఐ సత్రు, ఎంపీఓ పి. ప్రభాకర్ రెడ్డి, సూపర్వైజర్ వి.లలితమ్మ, బానోత్ లాలా, అంగన్వాడీ టీచర్లు, సంబంధిత అధికారు లు, పంచాయతీ కార్యదర్శి, వాంకుడోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి పుడితే పండగ చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతి ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా అవకాశాలు కల్పించాలి
- కామేపల్లి మండలం కొత్త లింగాలలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

కామేపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త:





అమ్మాయి పుడితే ఇంటి ల్లిపాది పండుగ చేసుకోవాలనీ, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్ర మే ఆడపిల్లలు పుడతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు జన్మించి న తల్లిదండ్రులు భారంగా కా కుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మా పాప మా ఇంటి మణిదీపం కార్యక్ర మాన్ని రూపొందించి ప్రారంభిం చడం జరిగింది.అందులో భా గంగా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలోని ఉండేటి అమృత సుధాకర్ దంపతుల కు ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి వారి ఇంటికి గురువారం జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదం డ్రులతో పాటు అత్తా,మామల ను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్ష లు తెలిపి శాలువాతో సన్మా నించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మా ట్లాడుతూ ప్రతి ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు.అబ్బా యిలతో సమానంగా ఆడపిల్ల లకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రో త్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అమ్మా యి ఆశించిన మేరకు చదువు కున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదిం చుకున్న తర్వాత మాత్రమే పెళ్లి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు.పురుషు ల మధ్య వ్యత్యాసం సమాజం లో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించా లని కలెక్టర్ సూచించారు.జి ల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టి నా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందిం చాలని, మహాలక్ష్మి ఇంట్లో పు ట్టినందుకు శుభాకాంక్షలు తెల పాలనే లక్ష్యంతో ఈ కార్యక్ర మాన్ని ప్రారంభించామని అన్నారు.అనతరం కొత్తలిం గాల అంగన్వాడి కేంద్రంలో దాతలు డా.జానకిరామయ్య డాక్టర్ సరోజిని మనమడు అభి ఏర్పాటు చేసిన సోలార్ పవర్ ఇన్వెటర్ ను జిల్లా కలె క్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభిం చారు.వారిని సత్కరించి దాతృత్వాన్ని ప్రశంసించారు. భవిత కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమం లో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ఎంవి.మధుసూదన్ రావు,జిల్లా సంక్షేమ అధికారి కే.రాంగోపాల్ రెడ్డి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, ఎంపిఒ పి.ప్రభా కర్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఒ నారప రాజు దయామణి, సూపర్వైజర్ వి.లలితమ్మ, ఎంఈఒ జి.వెంకట్,అంగ న్వాడీ టీచర్లు మంగ,బేబి, ఏవో బి.తారాదేవి, పంచాయ తీ కార్యదర్శి యాకయ్య, ఐ బి డి ఈ బి.శంకర్, ఐ ఈ విజయ్ కుమార్, మిషన్ భగీరథ ఏ ఈ బి.సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ కె.అంజి రాజు, ట్రాన్స్ కో ఏ ఈ ఎన్.శ్రీనివాసులు, ఆర్ ఐ సక్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.కాగా సాతాని గూడెం గ్రామంలో నిర్మించిన 50 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు విద్యుత్ సదుపాయం కల్పించాలని తద్వారా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల కష్టాలను తొలగించాలని, ఆ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్లకు ఇరువైపులా కల్వర్టులను మంజూరు చేసి నిర్మించాలని ఆ గ్రామ పెద్దలు యల్లమద్ది నరసింహారావు ( యాదగిరి), లబ్ధిదారులు, గ్రామస్తులు ఈ సందర్భంగా కలెక్టర్ ను కలిసి విన్నవించు కోగా ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు.సమస్యను పరిష్క రించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించడం జరిగింది.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# గ్రూప్ వన్‌లో ఉద్యోగం గర్వకారణం

తల్లాడ, ఏప్రిల్ 03, ప్రభాతవార్త



తల్లాడకు చెందిన గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతుల కుమార్తె సుస్మితకు గ్రూప్ 1లో ఉద్యోగం సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందని బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గాదె కృష్ణారావు అన్నారు. గురువారం గోపిశెట్టి వెంకటేశ్వరరావు గృహానికి వెళ్ళి గోపిశెట్టి సుస్మితను అభినందించారు. ఈ సందర్భంగా ఆమెకు పలువురు స్వీట్లు తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెరిక కిరణ్, తమ్మిశెట్టి కృష్ణ, చల్లా నరేష్, సమ్మెట రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మొక్కా బసవయ్య, సమ్మెట రామకృష్ణ, చల్లా రాము, వేముల కోటి, సిపిఎం నాయకులు ఒర్సు రమేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 10 నుండి అంకమ్మ జాతర ప్రారంభం

తల్లాడ, ఏప్రిల్ 03, ప్రభాతవార్త



ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ, మహాలక్ష్మమ్మ, మద్దిరావమ్మల జాతర నిర్వహించనున్నట్లు అంకమ్మ దేవాలయ కమిటి చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఆయన జాతర ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించి, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని దేవాలయ కమిటి సభ్యులను, జాతర కమిటీ వాలంటీర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు మారెళ్ళ దేవేందర్, తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, పేరసాని నరసింహారావు, దుగ్గినేని సత్యనారాయణ, దొబ్బల శ్రీనివాసరావు, దొడ్డ సాందీపులు, దిరిశాల వెంకయ్య, శ్రీనివాసరావు, రాయల నరసింహారావు, జాతర కమిటి వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను సన్మానించిన అధికారులు

కారేపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త :



సింగరేణి మండల గుంపెల్లిగూడెం గ్రామంలో మా ఇంటి మణి దీపం కార్యక్రమం లో భాగంగా గురువారం కూతురికి జన్మనిచ్చిన మూతి రామకృష్ణ స్వప్న ల దంపతులను శాలువా మరియు సర్టిఫికెట్ తో మండల అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి ఎంపీడీఓ గుడి సురేందర్ గారు, సూపర్వైజర్ దేవేంద్ర గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్యా వెంకటేష్ ఏఎన్ఎం అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి.. హామీలన్నీ అమలు చేస్తాం..

## - రూ.20 కోట్ల పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

*సత్తుపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*



కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలో గురువారం 22 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో 71 మంది కి 26 లక్షల రూపాయలు విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదగా చెక్కులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు రాష్ట్రం అప్పుల కుప్పలో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజలు మెచ్చే విధంగా ఇందిరమ్మ పాలన రాష్ట్రంలో కొనసాగుతు న్నందున రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాకమయి దయానందు కోరారు. గత బిఆర్ఎస్ పదేళ్ల ప్రభుత్వం కాలంలో పట్టణంలో చేసిన అభివృద్ధి శూన్యం అని అభివృద్ధి పేరుతో డబ్బులు దోచుకొని దాచుకున్నారు తప్ప అభివృద్ధి శూన్యం అని ఆమె ఆరోపించారు. ప్రజల కోసం పనిచేసే ఈ కాంగ్రెస్ పాలనను రానున్న స్థానిక మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆదరించాలని ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి కోరారు.

### నర్సింగ్ కళాశాల కు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే :



పట్టణంలో నూతనంగా నిర్మించిన వంద పడకల హాస్పటల్ ప్రాంగణంలో 21 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే నర్సింగ్ కళాశాలకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద గురువారం భూమి పూజ చేశారు. అలాగే కాకలపల్లి రోడ్ లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సైడ్ డైన్ ను ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మున్సిపాలిటీ పరిధిలో 32 మందికి 13 లక్షల విలువైన చెక్కులను మండలంలోని పలు గ్రామాలకు చెందిన 39 మందికి 12 లక్షల 26 వేల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి చేతుల మీదగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మున్సిపల్ ఏఈ సురేష్ డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య పట్టణ ప్రముఖులు గాదె చెన్నారావు చల్లగుండ్ల నరసింహారావు తోట సుజలా రాణి గ్రాండ్ మోలాలి . పింగళి శామ్యూల్ కమల్ భాష దూదిపాల రాంబాబు కంటే నాగలక్ష్మి మందపాటి పద్మావతి జ్యోతి తదితర పార్టీ ప్రముఖులు అధికారులు అన అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.




# వాల్ ఆఫ్ కైండ్ నెస్ ప్రారంభించడం అభినందనీయం

## - సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

*కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త :*



ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ తెరిసా ఆశయాల మేరకు కల్లూరు పట్టణంలోని గవర్నమెంట్ హాస్పటల్ గోడ వద్ద ఏర్పాటు చేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ (దయ గల గోడ )ను గురువారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సహాయార్థం ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ నిర్వాహకులు ప్రభుత్వ ఉపాధ్యాయులైన దంతాల సుధాకర్, అమర్లపూడి చక్రవర్తి లను అభినందించారు. ఎక్కడో పాశ్చాత్య దేశాల్లో ఉన్నటువంటి ఇటువంటి వినూత్న సేవా కార్యక్రమాన్ని కల్లూరులో ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఉపయోగకరమని అన్నారు. ప్రజలందరూ ఇక్కడపెట్టి నటువంటి బట్టలు, పుస్తకాలు, చెప్పులు, ఇతర వస్తువులు తీసుకుని వినియోగించుకోవాలని, అదే విధంగా దాతలు స్పందించి మీ వద్ద ఉన్న వస్తువులను ఈ దయ గల గోడ వద్ద ఉంచాలని కోరారు. ప్రజలు కూడా రోజు వారి జీవితంలో కాస్త సమయం సేవా కార్యక్రమాలకు ఉపయోగస్తే ఎంతో మంది పేద వారికీ సహాయం చేసినవారం అవుతాము అని తెలిపారు. మీ ఇంట్లో మీకు ఉపయోగపడని వస్తువులు ఉంటే ఇక్కడ ఇచ్చి 10 మందికి అందించండి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దంతాల సుధాకర్, అమర్లపూడి చక్రవర్తి మాట్లాడుతూ ఈ దయగల గోడ వద్ద షెడ్డు నిర్మించడానికి జక్కంపూడి వెంకటేశ్వరరావు ముందుకు వచ్చారని, అదే విధంగా ఫ్రిజ్ ఏర్పాటు చేస్తామని దాతలు హామీ ఇచ్చారని, ఇక్కడ జివి మాల్ ఖమ్మం వారు అందించే కొత్త బట్టలు కూడా పేద ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు తహశీల్ధార్ పులి సంబశివుడు, గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ డాక్టర్ నవ్య కాంత్, ఉపాధ్యాయులు కొడిసేన విజయ్ కుమార్, రాయల నాగేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, కల్లూరు మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# మత విద్వేష పార్టీలను తరిమికొట్టాలి...

## - మహనీయుల త్యాగాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## - ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు పిలుపు..

*సత్తుపల్లి ఏప్రిల్ 3 ప్రభాతవార్త :*

రాష్ట్రంలో మరియు దేశంలో మత విద్యేశాలకు పాల్పడుతున్న బిజెపి లాంటి పార్టీలను దేశం నుంచి తరిమికొట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. సత్తుపల్లిఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఏఐసీసీ పిలుపు మేరకు మండలం, పట్టణం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో " జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ " కార్యక్రమం గురువారం నిర్వహించిన కార్యక్రమంలో వారు హాజరై పై విధంగా అన్నారు. శాసనసభ్యులుడాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , ఖమ్మండిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ , జిల్లా కిసాన్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్లు మాట్లాడుతూ ప్రజల్లో మతాలు పేరుతో విద్వేషాలు సృష్టిస్తున్న ముఖ్యం గా దేశం లో బీజేపీ పార్టీ ని తరిమీకొట్టాలి అని కోరారు .. దేశ స్వాతంత్ర కోసం పోరాడిన యోధుడు మహాత్మా గాంధీజీని కించపరుస్తూ, వారి త్యాగాలను అవమాన పరుస్తూ మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ మనకు అందించిన మన హక్కులను కలారాస్తున్న తరుణం లో నేటి సమాజం లో మనం అందరం కలిసికట్టుగా ఏకమై గ్రామ, గ్రామాన గడప గడపకు దేశ గొప్పతనం, మహనీయులు త్యాగాలు, బాపూజీ కన్న కలలు, అంబేద్కర్ గారి రాజ్యాంగ హక్కులు ప్రజల్లో కీ తీసుకురావాలి అని వారు పిలుపునిచ్చారు. ర్నాష్ట్ర లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా ఇవ్వని హామీలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు గురించి వారు



వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్ల సహకారం తో ఉమ్మడి ఖమ్మం జిల్లా మరియు సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుంది అని వారు తెలిపారు..సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం తో గెలిచిన 15 నెలలు కాలం లోనే 800 కోట్లు రూపాయలు నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టటం మాములు విషయం కాదు అని జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్ అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం ఎలా నిర్వహించాలి అని దిశా నిర్దేశం చేసిన అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో దుర్గాప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణం పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మండల పార్టీ అధ్యక్షులు శివ వేణు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి, సరోజినీ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణారావు, మందపాటిముత్తా రెడ్డి, పింగళి శామ్యూల్ ఉడతనేని అప్పారావు కమలపాషా దొడ్డ శ్రీనివాసరావు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# మండాలపాడులో భేటీ జన్మోత్సవం

*పెనుబల్లి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మండాలపాడు గ్రామం నందు బాలింత గాయం శ్రావణికు పాప జన్మించిన కారణంగా భేటీ జన్మోత్స వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ పురంధర్, ఎంపీడీవో అన్నపూర్ణ, ఎసిడిపిఓ మెహరున్నిసా బేగం ఆధ్వర్యంలో శుక్రవారం పాప తల్లిదండ్రులను, అమ్మమ్మ తాతలను సన్మానించారు. పాప జన్మించినందుకు కానుకగా కలెక్టర్ ఆదేశానుసారం స్వీట్ బాక్స్, పండ్లు ఇచ్చి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఉపేంద్రయ్య, ఎమ్మార్వో ప్రతాప్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు అనురాధ, రాజ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, శశి, స్వరూప, గోవిందమ్మ, రత్నకుమారి, పంచాయతీ సెక్రెటరీ, ఏఎన్ఎం, ఆశ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# పుల్లయ్య బంజర్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

*కల్లూరు, ఏప్రిల్ 03, ప్రభాతవార్త:*

మండలపరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో ఐకెపి డిఆర్ డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ సన్నరకం క్వింటాకు రూ. 2320/ మరియు కామన్ గ్రేడ్ దొడ్డు రకం క్వింటాకు రూ. 2300/ అని ఈ సందర్భంగా ఎమ్యెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పక్షపాతి అని అన్నారు. రైతులకు 2 లక్షలు రూపాయలు రుణమాఫీ పూర్తి మరియు రైతు పంటకు బోనస్, రైతు భీమా, రైతు బంధు ఎలా ఎన్నో పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం



రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుదన్నారు . తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎంతో సంతోషంగా వున్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో, తహశీల్దార్, ఎంపీడీఓ, ఏడి , ఏవో, ఏఈవో, ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు పట్టణం, మండలం, పుల్లయ్య బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు...

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలంలోపు పూర్తి చేయాలి**

**- ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి విద్యుత్ సబ్ స్టేషన్, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:

నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు.మద్దులపల్లిలో మద్దులపల్లి నుండి తల్లంపాడు తెల్దారుపల్లి జెడ్పీ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి 80 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వరంగల్ క్రాస్ రోడ్డులో తరుణి హాట్ నందు 2 కోట్లతో ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు ..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా అన్ని రంగాలకు అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో సబ్ స్టేషన్ లను అభివృద్ధి చేస్తుందని, ఇందులో భాగంగా ఖమ్మం రూరల్ ప్రాంతంలో పవర్ ఇబ్బందులు తొలగించేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టామని అన్నారు. పేదల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం నిబద్దతతో పని చేస్తుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేక పోయినా ఎక్కడా వెనకడుగు వేయకుండా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు. గడిచిన 15 నెలలో అన్ని శాఖలలో ప్రక్షాళన చేసి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అందిస్తున్నామని అన్నారు. చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలంలోగా పూర్తి చేయాలని అన్నారు.అనంతరం ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలో గూడూరు పాడు నుండి గోళ్లపాడు ఊటవాగు తండ రోడ్డు వరకు 2 కోట్ల 97 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్.ఈ. ఈ. శ్రీనివాస చారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.హరినాథ్ బాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, డి.ఈ. సి.హెచ్. నాగేశ్వర్ రావు, డి.ఈ. హీరాలాల్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి..

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి**

**- పొంగులేటి శ్రీనివాసరెడ్డి రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ**

**- యాసంగి సీజన్‌లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తాం**

**- కస్నా తండా గ్రామంలో రూ.8 కోట్ల 30 లక్షల అభివృద్ధి పనులు మంజూరు**

**- ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో పర్యటించి బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



ఖమ్మ రూరల్ ప్రభాతవార్త:

ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండ గ్రామంలో కస్నాతండ తోడేళ్ళ గూడెం రోడ్డు వయా మర్రికుంట వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా దీవెనలతో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా ఉండటంలో పాలేరు ప్రజల ఆశీర్వాదం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల 65 వేల 631 మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు.ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 670 కోట్ల రూపాయలు రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. యాసంగి లో కూడా రైతులు పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు.ఉగాది పర్వదినం నుంచి రేషన్ కార్డు ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల జారీ చేస్తామని అన్నారు. పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, శ్రీరామ నవమి తర్వాత కస్నా తండా లో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. కస్నాతండ తోడేళ్ళ గూడెం రోడ్ వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, కస్నా తండా నుంచి ములకలపల్లికి 3 కోట్ల 74 లక్షల మంజూరయ్యాయని రాబోయే వారం రోజులలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కస్నాతండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల విలువ గల పనులు మంజూరు చేసుకున్నామని, వీటిని క్రమపద్ధతిలో పూర్తి చేసుకుందామని అన్నారు. కమ్యూనిటీ హాల్, పల్లె దవాఖానా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నేడు అనేక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారని, విద్య , వైద్యం, వ్యవసాయ రంగాలలో ప్రజల సంక్షేమం కోసం దృష్టి సారించారని అన్నారు. వరదల సమయంలో 3 రోజుల వ్యవధిలో పది వేల రూపాయల పరిహారం అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బి. హరినాథ్ బాబు, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్.ఈ. ఈ.శ్రీనివాస చారి, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, డి.ఈ. సి.హెచ్. నాగేశ్వర్ రావు, డి.ఈ. హీరాలాల్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# గ్రంధాలయం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయండి

**-అడిషనల్ కలక్టర్ శ్రీజ వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త॥



గ్రంధాలయం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అడిషనల్ కలక్టర్ శ్రీజ అధికారులను ఆదేశించారు. గురువారం నేలకొండపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ గ్రంధాలయం నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. నిర్మాణ పనుల వివరాలను అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. అలాగే, రాజీవ్ వికాస యోజన పథకంకు వస్తున్న ధరఖాస్తుల వివరాలను, ఇతర సమస్యలు ఏమైనా ఉన్నాయా అని ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం, మానవ వనరుల కేంద్రంను ఆమె సందర్శించారు. బడి పిల్లల యూనిఫామ్‌ల వివరాలను విద్యాశాఖ అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో యం.యర్రయ్య, ఎంఇవో బి.చలపతిరావు, ఎంపివో సిహెచ్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

**-రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షుడు ధీరావత్ బాలాజీ వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త॥



రైతాంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షుడు ధీరావత్ బాలాజీ వెల్లడించారు. రైతుల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పని చేస్తున్నారని ఆయన చెప్పారు. గురువారం రాజారామ్‌పేట పిఏసిఎస్ ఆధ్వర్యంలో చెరువుమాధారం, మంగాపురంతండ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజారామ్‌పేట పిఏసిఎస్ అధ్యక్షుడు ధీరావత్ బాలాజీ మాట్లాడుతూ ధాన్యం మొదటి గ్రేడ్ రకంకు ధర రూ.2320లు, రెండవ గ్రేడ్ రకంకు ధర రూ.2300లు చెల్లిస్తున్నట్లు ఆయన చెప్పారు. ధాన్యం తేమశాతం లేకుండా ఆరబెట్టుకుని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజారామ్‌పేట పిఏసిఎస్ సిఇవో పమ్మి రామకోటయ్య, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అసలు గుట్టు రట్టు-దోచుకున్న భూములు రెవెన్యూవేనట

-వార్త కథనంతో నిగ్గు తేల్చిన అటవీశాఖ -వీటి విలువ రూ.200కోట్ల పైమాటే

- వీళ్ళకి పట్టాలిచ్చిందెవరు -అనుభవంలో ఉన్న వారి వివరాలేమి

- ఓ ఆర్ఐ కూడా ఆక్రమణదారేనట -మారుబేరాలకు విక్రయించినట్లు ప్రాథమిక సమాచారం

- ఏజన్సీలో గిరిజనేతరుల దందాయిజం -తక్షణం సర్వే చేయిస్తానన్న తహశీల్దార్ కృష్ణప్రసాద్

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట భూకుంభకోణ వ్యవహారం కొత్తమలుపు తిరిగింది. దాదాపు రూ.200 కోట్లకు పైగా విలువైన అటవీశాఖ భూముల్ని దోచేశారంటూ గురువారం ప్రభాతవార్త కథనాన్ని వెల్లడించిన క్రమంలో ఆశాఖ విచారణ చేపట్టి.,దురాక్రమణకు గురైన ఆస్థులు తమవి కావని.,ఇదంతా రెవెన్యూదేనంటూ అసలు గుట్టురట్టు చేయడం విశేషం. దమ్మపేట రేంజి అధికారి కరుణాకరాచారి తన సిబ్బంది సహాయంతో గురువారం మధ్యాహ్నం వివాదాస్పద ప్రాంతాన్ని సర్వే చేశారు. ఇప్పుడేవైతే భూములు సాగవుతున్నాయో.,సదరు వ్యక్తులు కొద్దిభాగపు అటవీభూమిని మాత్రమే ఆక్రమించినట్లు గుర్తించామని, తక్షణం ఆ భాగాన్ని వదిలివేయాలని సంబంధిత వ్యక్తులకు నోటీస్‌లు ఇచ్చామని, కొద్దిరోజులు వేచిచూసి తామే తొలగించి పారేస్తామని రేంజర్ చారి కొందరు పత్రికలవారికి స్పష్టం చేశారు. దీన్నిబట్టి చూస్తే వందలాది ఎకరాల భూవిస్తీర్ణమంతా రెవెన్యూదేనని ఆయన చెప్పకనే చెప్పారు. ప్రభుత్వ ఆస్థులు నిలువుదోపిడీకి గురయ్యాయి. కాపుకాచే నాథుడు లేడిక్కడ. ఇది ఒక రోజులో జరిగింది కాదు. గడచిన పదేళ్ళకాలంగా క్రమేపీ కొల్లగొట్టారు. పైగా ఇది షెడ్యూల్డ్ ఏరియా. ఇక్కడి రెవెన్యూ లో గిరిజనేతర వ్యక్తులకు ఎసైన్డ్‌పట్టాలిచ్చే



పరిస్థితి లేదు. అయినా ఈరోజు ఇక్కడ తిష్ఠవేసిన భూస్వాములు “తమకు పట్టాలున్నాయంటూ” తెంపరితనం ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తున్నది.

## రెవెన్యూలో ఇంటిదొంగలు

వందల కోట్ల ఆస్థుల దోపిడీకి ఊతమిచ్చింది కేవలం రెవెన్యూ యంత్రాంగమే. అందులో సందేహం లేదు. ప్రస్తుత వివాదాస్పద ప్రదేశంలో గతంలో ఇబ్బడిముబ్బడిగా ఎసైన్డ్ పట్టాలిచ్చేసినట్లు ప్రచారం జరుగుతున్నది. 2018 నాటి భూప్రక్షాళణ సందర్భంగా నాటి యంత్రాంగం ఈ దురాగతాలకు పాల్పడిన విషయాన్ని ఆనాడే ప్రభాతవార్త అనేక విషయాలను బయటపెట్టింది. కొందరు గిరిజన విఆర్ఓ లే నేరుగా 1/70 సవరణలకు తూట్లు పొడిచి రికార్డులు తారుమారు చేస్తుంటే ఆరోజుల్లో ఇక్కడ పనిచేసిన ఆర్‌డిఓ నొచ్చుకున్నారు. “మీ గిరిజన హక్కుల్ని స్వయంగా దగ్గరుండి కాపాడుకుంటారనుకుంటే మీరే ఇలా 1/70 నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడం బాధాకరమని” వ్యాఖ్యానించడం చాలామందికి గుర్తుండే ఉంటుంది. ఆ రోజుల్లోనే ప్రస్తుత వివాదాస్పద రెవెన్యూ భూభాగమంతా కబ్జాకి గురైంది. ఒక పథకం ప్రకారం బయటినుంచి వచ్చిన గిరిజనేతర వ్యక్తులు తేరగా వచ్చిందని దోచేసుకున్నారు. వీరికి యంత్రాంగం అండదండలు మెండుగా ఉన్నట్లు ఆరోపణలున్నాయి. అంత దాకా ఎందుకు ఓ రెవెన్యూ అధికారి సయితం 20ఎకరాలకు పైగా భూమిని కబ్జాచేసి, మారుబేరాలకు అమ్మేసుకున్నట్లు చెబుతున్నారు. ఈ భూముల్లో ప్రస్తుతం ఎవరున్నారు ? అసలు సర్వే నెంబరెంత ? వీళ్ళచేతుల్లో ఉన్న పట్టాలు (ఒకవేళ ఉంటే) నిజమైనవా కావా ? లబ్ధిదారులెవరు ? వారసలు అర్హులేనా ? చూపించే రికార్డుకీ సర్వే నెంబర్‌కీ పొంతన కనిపిస్తున్నదా ? అనే కోణంలో రెవెన్యూ యంత్రాంగం యుద్ధప్రాతిపదికన లోతైన విచారణ జరిపించాలి. నిజంగా పేద గిరిజనులే కనుక ఇందులో లబ్ధిపొందుతుంటే ఎవరూ అభ్యంతరపెట్టకూడదు. అది వాళ్ళ హక్కుకూడా. కానీ రూ.కోట్ల విలువైన రెవెన్యూ భూములన్నీ ఇలాఈవిధంగా ఫలహారమౌతున్నా యంత్రాంగం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తే ఇంతకుమించి అనాగరికం ఇంకోటుండదు. అంతకుమించి చాతగాని తనమూ రెవెన్యూకుండదు. దీనికి సంబంధించి గతంలో రెవెన్యూవారి అవినీతి వ్యవమారమంతా ప్రభాతవార్త వద్ద భద్రంగా ఉన్నది. ఆ లోతైన దురాగతాలను వెల్లడించడం జరుగుతుంది.

### తక్షణం విచారణ జరిపిస్తాం : తహశీల్దార్ వనం

దీనిపై అశ్వారావుపేట తహశీల్దార్ వనం.కృష్ణప్రసాద్ స్పందిస్తూ.,నిన్నటిదాకా వివాదాస్పద ప్రదేశం అటవీశాఖదని అనుకున్నాం గానీ.,ఇప్పుడు ఆశాఖ వారు తమదికాదని అనడంతో నిజంగానే వ్యవహారం కొత్తమలుపు తిరిగిందన్నారు. అసలు లోగుట్టేమిటో తెలుసుకోవాలంటే అత్యవసరంగా సర్వేకి ఆదేశించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. కమతాలవారీగా భూములమీద ఉన్నదెవరు, వారు ఏ రికార్డు హక్కులతో అందులో అనుభవదారుగా ఉన్నారు, అనే అంశాలపై సమగ్రంగా తానే స్వయంగా విచారించి విషయాలు వెల్లడిస్తానన్నారు. ఇందులో ఏదైనా అక్రమం ఉంటే తదనుగుణమైన కఠిన చర్యలుంటాయని కూడా వనం హెచ్చరించారు.

# నేత్రపర్వంగా గరుఢపట ఆవిష్కరణ

-భద్రాద్రి దేవస్థానంలో కొనసాగుతున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు

-క్రతువులలో పాల్గొన్న శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 30వ తేదీన ఉగాది సందర్భంగా ఋత్విక్‌వరణం, రక్షాబంధనం, స్నపన తిరుమంజనం, మృత్సంగ్రహణం వంటి క్రతువులతో ప్రారంభమైన శ్రీస్వామి వారి శ్రీరామనవమి తిరుకళ్యాణబ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో ఏప్రిల్3వ తేదీ గురువారం





అర్చకస్వాములు గరుఢ ధ్వజపటలేఖనం, సాయంత్రం దేవస్థానం సమీపంలోని జీయర్ మఠం నందు గరుఢ ధ్వజపటావిష్కరణ, గరుడ ధ్వజాధివాసం వంటి క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు మాట్లాడుతూ .. స్వర్ణ సలాఖతో గరుడ స్వామివారి కుడి కన్ను, రజత సలాఖతో స్వామివారి ఎడమ కన్నును దృష్టి దోషాల నిర్మూలన చేయడం జరుగుతుందని.ఇదే నేత్రోన్మీలనం అని, ప్రధాన ఘట్టంగా పరిగణిస్తారని అన్నారు. అనంతరం గరుడ హోమం, ప్రతిష్ట చేసే బలిపీఠములకు ప్రాణప్రతిష్ఠ హోమం, శాంతి హోమం, తత్వ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఈ క్రతువులలో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి పాల్గొని కన్నులారా తిలకించారు. అదేవిధంగా సాయంత్రం శ్రీస్వామి వారి తిరువీధి సేవలో భాగంగా రాజాధిరాజవాహనంపై స్వామి వారిని ఆశీనులను చేసి





తిరువీధి సేవ నిర్వహించారు. కాగా బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం ధ్వజారోహణం వంటి కార్యక్రమాలను వైభవంగా జరగనున్నాయి.

# రైతును రాజును చేయడమే లక్ష్యం..

- దేశ చరిత్రలోనే బోనస్ రూ.500 ఇచ్చిన చరిత్ర మనది

-బీఆర్ఎస్ వరి వేస్తే ఉరి అని చెప్పింది..

-తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



కూసుమంచి, ఏప్రిల్ 3 (ప్రభాతవార్త) :

దేశ చరిత్రలోనే వరికి క్వింటాకు రూ.500లు బోనస్ ఇచ్చిన, ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నాయకన్ గూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన జనం మార్పు కావాలని కోరి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజును చేయడమే ప్రధాన అజెండాగా పని చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల 65వేల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేశామన్నారు. అంతే కాకుండా రైతులకు వరికి గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా క్వింటాకు రూ. 5వందలు బోనస్ అందిస్తున్నామని తెలియజేశారు. గత పాలకులు వరి వేస్తే ఉరే అని అన్నారని, రెండవ పంటగా వరి వేయనీయలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజాపాలన అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రైతులు పండిస్తున్న వరిధాన్యం విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.5400కోట్లు రైతు భరోసా నిధులు అందించామని, రైతులంతా పెట్టుబడి సాయం అందుకున్నారని తెలిపారు.

వి ం గ ా తా

రావాల్సిన రైతులు కూడా ఆందోళన చెందనవసరం లేదని, రెచ్చగొట్టే నాయకుల మాటలను నమ్మకుండా విశ్వాసంతో ఉండాలని త్వరలోనే అందరికి అందుతాయని తెలిపారు.

మొన్న వానాకాలంలో పండిన వరి పంట గతంలో ఎప్పుడూ పండలేదని 1లక్షా 53వేల టన్నుల ఉత్పత్తి వచ్చిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఒకవేళ లేటయినా ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అనంతరం నాయకన్ గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి రూ. 50వేలను విరాళంగా అందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.